## చత్తీష్ గడ్ లొ.. అడవులను వీడిన అన్నలు.. !!

- దండకారణ్యం దక్షిణ బస్తర్ స్పెషల్ జోనల్ మిలట్రీ దళం,,
- తుపాకులతొ ప్రభుత్వం ఎదు టలొంగుబాటు,,,
- ఉత్తరతెలంగాణా ఎన్ టి జెడ్ సి సెక్రేటరీ పాపారావు సైతం,,,
- కగార్ ఆపరేషన్ఆఖరి రోజుల్లొ
- పాపారావు అడవులను విడిసి లొంగిపోయె..



12

DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 25-03-2026




బ్రాహ్మణవాడి సర్వే నంబర్ 210లో
రీ-సర్వే ప్రారంభం

# బ్రాహ్మణ వాడి భాగోతం
# బయటపడింది

2

- సర్వే నెంబర్ 210 ముమ్మాటికి ఆక్రమమే
- కలెక్టర్ సీరియస్ తో కదిలిన యంత్రాంగం
- ధృవీకరించిన ఖైరతాబాద్ రెవెన్యూ శాఖ
- తప్పుల తడకగా లోకల్ సర్వే ,డిజిటల్ సర్వే తో మారిన లెక్కలు
- శ్రీ వాసవి అక్రమ నిర్మాణం లో విస్తుబోయే నిజాలు
- జిహెచ్ఎంసి అధికారులకు షాక్
- రెవెన్యూ,ఇరిగేషన్ జాయింట్ సర్వే లేకుండా ఇచ్చిన అనుమతులు వట్టి బోగస్సే
- జిహెచ్ఎంసి అత్యుత్సాహం తో పావు ఎకరం భూమి శ్రీ వాసవికి ధారాదత్తం
- ప్రభుత్వ భూమిని ప్రైవేట్ సంస్థకి రాసిన ఘనులు
- మన జిహెచ్ఎంసి అధికారులు
- గురువారం శ్రీ వాసవికి మెమోలు జారీ చేస్తాం
- వచ్చిన సమాధానంని బట్టి స్టాప్ ది కనస్ట్రక్షన్ నోటీస్ లు
- డిప్యూటీ తహసీల్దార్ షేక్ మహ్మద్ అజారుద్దీన్

## 100 కోట్ల భూ కబ్జా నిజమే

బ్రాహ్మణ వాడి బాగోతం భయట పడింది. సర్వే నంబర్ 210 లో శ్రీ వాసవి నిర్మాణ సంస్థ శ్రీముఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సిల్వర్ క్రెస్ట్ పేరుతో చేస్తున్న నిర్మాణాలు ముమ్మాటికి ఆక్రమణమే అని తేలిపోయింది.ఎటువంటి అనుమతులు లేకుండా నగరం నడి బోడ్డులో నిర్మాణాలు చేపడుతూ అటు అధికారులను ఇటు ప్రభుత్వాన్ని ప్రజలను పక్క దోవ పట్టిస్తూ ఆడిన నాటకానికి తెర పడింది.తొలుత లోకల్ సర్వేయర్ చేపట్టిన సర్వేలో అక్రమార్కులకు అనుకూలంగా సర్వే రిపోర్ట్ తయారు చేపించుకున్నప్పటికీ సర్వే లోపాలను బట్ట బయలు చేస్తూ డిడి9 వార్త పత్రిక ప్రచురించిన కథనానికి రీ సర్వే డిజిటల్ సర్వే కు హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరి చందన ఆదేశించారు అంతే కాదు సమగ్ర విచారణ జరిపి త్వరగా నివేదిక సమర్పించాలని అన్నారు.ఈ మేరకు డిజిటల్ సర్వేలో అసలు విషయం బయటపడింది. సర్వే నంబర్ 210 లో నిర్మించడానికి సదరు శ్రీ వాసవి నిర్మాణ సంస్థ కు ఎటువంటి అనుమతులు లేవని గుర్తించింది.అంతే కాదు జిహెచ్ఎంసి అధికారులు అత్యుత్సాహం తో పావు ఎకరం 1027 చదరపు గజాల ప్రభుత్వ భూమిని ప్రైవేట్ సంస్థ అయిన శ్రీ వాసవి ధార దత్తం చేసిన విషయం సైతం వెలుగులోకి రానుంది.రెవెన్యూ ఇరిగేషన్ జాయింట్ సర్వే లేకుండా జిహెచ్ఎంసి అధికారులు శ్రీ వాసవి కి జారీ చేసిన అనుమతులు సైతం ఎందుకు పనికి రావని తేలింది.దీంతో ఖైరతాబాద్ రెవెన్యూ శాఖ విచారణ జరిపి శ్రీ వాసవి నిర్మాణ సంస్థ చేపడుతున్నటువంటి అక్రమ నిర్మాణాలకు బ్రేక్ వేసేందుకు ప్రాసెస్ ప్రారంభం అయింది.శ్రీ వాసవి నిర్మాణ సంస్థ చేపడుతున్నటువంటి అక్రమ నిర్మాణాలకు సంబంధించి మెమోలు గురువారం జారీ చేయనున్నట్లు డిప్యూటీ తహశీల్దార్ షేక్ మహ్మద్ అజారుద్దీన్ తెలిపారు రెవెన్యూ శాఖ శ్రీ వాసవి అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోకూడదు అనే విషయాన్ని సైతం వెల్లడిస్తామన్నారు శ్రీ వాసవి ఇచ్చిన సమాధానంతో స్టాప్ ది కన్స్ట్రక్షన్ నోటీస్ లు ఇస్తామని తెలిపారు

**డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్**

## మలివిడత మేడారం హుండిల లెక్కింపు...!!



10



## ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

7

## లీగల్ మెట్రాలజీ అధికారితో చర్చించిన కన్స్యూమర్ రైట్స్ జిల్లా చైర్మన్..

6






# బ్రాహ్మణ వాడి భాగోతం




# బయటపడింది




## 100 కోట్ల భూ కబ్జా నిజమే

- సర్వే నెంబర్ 210 ముమ్మాటికి ఆక్రమమే
- కలెక్టర్ సీరియస్ తో కదిలిన యంత్రాంగం
- ధృవీకరించిన ఖైరతాబాద్ రెవెన్యూ శాఖ
- తప్పల తడకగా లోకల్ సర్వే ,డిజిటల్ సర్వే తో మారిన లెక్కలు
- శ్రీ వాసవి అక్రమ నిర్మాణం లో విస్తుబోయే నిజాలు
- జిహెచ్ఎంసి అధికారులకు షాక్
- రెవెన్యూ,ఇరిగేషన్ జాయింట్ సర్వే లేకుండా ఇచ్చిన అనుమతులు వట్టి బోగస్సే
- జిహెచ్ఎంసి అత్యుత్సాహం తో పావు ఎకరం భూమి శ్రీ వాసవికి ధారాదత్తం
- ప్రభుత్వ భూమిని ప్రైవేట్ సంస్థకి రాసిన ఘనులు
- మన జిహెచ్ఎంసి అధికారులు
- గురువారం శ్రీ వాసవికి మెమోలు జారీ చేస్తాం
- వచ్చిన సమాధానంని బట్టి స్టాప్ ది కనస్ట్రక్షన్ నోటీస్ లు
- డిప్యూటీ తహసీల్దార్ షేక్ మహ్మద్ అజారుద్దీన్

**డిడి9 వార్త టాస్క్ ఫోర్స్ విభాగం హైదరాబాద్**

హైదరాబాద్ జిల్లా ఖైరతాబాద్ రెవెన్యూ మండలం బేగంపేట లోని బ్రాహ్మణ వాడి సర్వే నంబర్ 210 లోఅక్రమ నిర్మాణాలు జరుపుతున్న శ్రీ వాసవి ఇన్ఫ్రాస్ట్రక్చర్ సంస్థ శ్రీముఖ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సిల్వర్ క్రెస్ట్ పేరుతో చేస్తున్న నిర్మాణాలు పై ఎట్టకేలకు చర్యలు ప్రారంభం అయ్యాయి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన డిజిటల్ సర్వే లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి శ్రీ వాసవి నిర్మాణ సంస్థ సర్వే నంబర్ 209 లో అనుమతులు పొంది సర్వే నంబర్ 210 లో నిర్మాణాలు జరుపుతున్నారు అంటే శ్రీ వాసవి నిర్మాణ సంస్థ ఇప్పుడు చేపట్టినటువంటి బ్రాహ్మణ వాడి సర్వే నంబర్ 210 లో జరుపుతున్న నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవని తెలుస్తుంది ఇన్నాళ్లు అందరి కళ్లు కప్పి చేపట్టినటువంటి నిర్మాణాలకు చెరమాగీతం పాడే దిశగా అధికారుల ముందుకు సాగారు. జిహెచ్ఎంసి శాఖాధికారులు స్వయంకృతాపరాదం తో శ్రీ వాసవి నిర్మాణ సంస్థకు మేలు చేసేందుకు చేసిన పని ఈ రోజు శ్రీ వాసవి మెడకు చుట్టు కుంది అంతే కాకుండా జిహెచ్ఎంసి శాఖకు మాయని మచ్చల తయార యింది. రెవెన్యూ స్కెచ్,రెవిన్యూ ఇరిగేషన్ అధికారుల జాయింట్ సర్వే రిపోర్ట్ లేకుండా జిహె చ్ఎంసి అధికా రులు క్షేత్రస్థాయిలో పరిశీలించకుండానే శ్రీ వాసవి ఇన్ఫ్రా స్ట్రక్చర్ కు మేలు చేసేందుకు అదనంగా 1027.61 స్కేర్ యార్డ్స్ కు అను మతులు జారీ చేసారు, అంటే పావు ఎకరం భూమి,సుమారు 100 కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూమికి లీగల్ అనుమతులు ఎలా జారీచేశారని ప్రశ్నల తలెత్తిన నేపథ్యంలో డిడి9 వార్త ప్రచురించిన వరుస కథనాలకు ప్రభుత్వ యంత్రాంగం విచారణ లో వేగం పెంచింది సాక్షాత్తు జిల్లా కలెక్టర్ త్వరగా నివేదిక ఇవ్వాలని ఆదేశించిన నేపథ్యంలో విచారణ జరిపి లోకల్ సర్వే శ్రీ వాసవి కి అనుకూలంగా రిపోర్ట్ తయారు చేసిన క్రమంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వెంటనే డిజిటల్ సర్వే కి ఆదేశించారు ఈ క్రమంలో శ్రీ వాసవి నిర్మాణ సంస్థ చేపట్టినటువంటి నిర్మాణం ముమ్మాటికి ప్రభుత్వ భూమి అక్రమమే అని తేల్చారు అంతేకాదు నాలా కబ్జా చేయడంతో కూకటపల్లి నుండి ప్రవహించే నాలా రూపు మారిపోయింది


డిప్యూటీ తహసీల్దార్ షేక్ మహ్మద్ అజారుద్దీన్














# పారిశ్రామిక రంగంలో ఎన్టీపీసీ పాత్ర కీలకం!!

- విద్యుత్ ఉత్పత్తితోపాటు కార్మికుల సేఫ్టీకి ప్రాధాన్యత
- ఆధునిక టెక్నాలజీతో వెలుగులు జిమ్ముతున్న మహారత్న కంపెనీ
- మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఏటా కార్యక్రమాలు
- సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభావిత గ్రామాల అభివృద్ధి
- ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 24 (డిడి9 వార్త):**

పారిశ్రామిక రంగంలో ఎన్టీపీసీ పాత్ర కీలకం అని ప్రాజెక్ట్ హెడ్ చందన్ కుమార్ సమంత అన్నారు. ఈమెరకు మంగళవారం జ్యోతిభవన్లో ఏర్పాటుచేసిన వార్షిక మీడియా సమావేశంకు ముఖ్యఅతిథిగా ఈడి హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ గీతంతో పాటు ఎన్టిపిసి గీతాన్ని ఆలపించారు. అనంతరం ఈడి సమంత మాట్లాడుతూ..... నాణ్యమైన విద్యుత్ ఉత్పత్తితోపాటు కార్మికుల సేఫ్టీకి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆధునిక టెక్నాలజీతో వెలుగులు జిమ్ముతున్న మహారత్న కంపెనీ దేశానికే తలమానికంగా నిలుస్తున్నది అని హర్షం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి ఏటా కార్యక్రమాలు చేపడుతున్నట్లు అందులో భాగంగా ఉచిత కుట్టు శిక్షణ, వివిధ రకాల శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా ప్రభావిత గ్రామాల అభివృద్ధి చేస్తున్నట్లు, రోడ్లు, పారిశుద్ధ్యం, లైటింగ్, తాగునీటి సరఫరాతో పాటుగా మెడికల్ క్యాంపుల ద్వారా ఆరోగ్యాన్ని రక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి కార్మికుడి లక్ష్యం దేశ పరిశ్రమకరంగంలో అత్యంత కీలకమైన కంపెనీని మరింత ముందుకు తీసుకుపోవడం అని తెలిపారు.








ఈ వార్షిక మీడియా సమావేశంలో అధికారులు ముకుల్ రాయ్, మనీష్ అగర్వాల్, అభిజిత్ దత్తా, బినోయ్ జోస్, రావత్, బిజోయ్ కుమార్, శాంభవి రాయి తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరులో ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకలు..



- మొదలైన తోరణపాక పూజ,పసుపుకొట్టే కార్యక్రమం.

**మణుగూరు. మార్చి 24(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని సమితి సింగారం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ కోదండ రామాలయం కనకదుర్గాదేవి ఆలయ ప్రాంగణంలో తోరణపాక పూజ మరియు ముత్తైదువులతో పసుపు కొట్టే కార్యక్రమంతో కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలు మొదలైనాయి.ఆడపడుచులు అంతా అత్యంత భక్తి శ్రద్ధలతో,కోలాహలంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మంగి వీరయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రమౌళి,కోశాధికారి మదాడి రాజేష్, గ్రామ పెద్దలు నాగళ్ల వెంకటేశ్వర్లు, సంగి ఆదమ్, పొట్నూరి రామారావు, మంగి మల్లిఖార్జున్, నాగళ్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వన సందర్శనలో మహాదేవపూర్ బాలురు

**మహాదేవపూర్ మార్చి 24 ( డిడి 9వార్త ).**

తెలంగాణా నేషనల్ గ్రీన్ కార్ప్ పర్యావరణ స్పృహ కలిగించడంలో భాగంగా మంగళవారం నాడు ఆడవి మన జీవనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులను అడవి సందర్శనకు తీసుకు వెళ్లారు. అడవిలో వివిధ రకాల వృక్ష వైవిధ్యం, ఆకులు రాలుటకు కారణాలు,రాలిన ఆకులు లిట్టర్ నుండి హ్యూమస్ గా మారడం భూసారం పెంచడం, వృక్షాలు తగ్గిపోతే వరదల్లో నేల క్రమక్షయం జరగడం వంటి తదితర అంశాల పట్ల అవగాహన,అడవి వల్ల మానవాళికి అందే ఫలాలు, ఆయుర్వేద వనమూలికలు, కలప, గాలి కాలుష్య నివారణలో అడవులు చేసే మేలు,అడవుల సంరక్షణలో అటవీ శాఖ ఉద్యోగుల బాధ్యతలు ,నర్సరీలలో మొక్కల పెంపకం తదితర అంశాల పై ఎన్ జీ సీ ఇంచార్జి ప్రభాకర్ రెడ్డి అవగాహన కల్పించారు. ఎరగడి (ఫారెస్ట్ ఫైర్ )వల్ల జరిగే అనర్థాలను సీనియర్ ఉపాధ్యాయుడు రాజిరెడ్డి వివరించారు. మరో ఉపాధ్యాయుడు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణ మనందరి ధ్యేయం కావాలని అన్నారు. సైన్స్ టీచర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ అడవిలో తవ్విన ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు ఎలా పెరుగుతాయో వివరించారు. వనసందర్శన కార్యక్రమంలో రాజయ్య, పీ డి రమేష్, లచ్చయ్య, అనిల్ కుమార్, సమ్మయ్య, షాజహా బేగం, అనిత, కవిత,కిరణ్ కుమార్, కోటేష్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు విద్యార్థులు పాల్గొన్నారు






# రామగుండం రైల్వే స్టేషన్లో గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో గాయపడ్డ యువకుడు.

**డిడి9వార్త రామగుండం మార్చి 25:**

పెద్దపల్లి జిల్లా రామగుండం రైల్వే స్టేషన్ లో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం వల్ల వరంగల్ పట్టణానికి చెందిన శివ అనే వ్యక్తికి తలకు తీవ్ర గాయాలయ్యాయి. తలకు విపరీతమైన రక్తస్రావం జరుగుతున్నది.రామగుండం జి ఆర్ పి కానిస్టేబుల్ శ్రీనివాస్ 108 కు సమాచారం ఇవ్వగా హుటాహుటిన బసంత్ నగర్ 108 అంబులెన్స్ టెక్నీషియన్ పడాల అభిరామ్ ,పైలెట్ మామిడి సంపత్ సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలైన శివను బ్లీడింగ్ రక్తస్రావాన్ని కంట్రోల్ చేసి ప్రధమ చికిత్స అందించిన అనంతరం రామగుండం జనరల్ ఆసుపత్రికి తరలించడం అయినది. సకాలంలో స్పందించిన అంబులెన్స్ సిబ్బందిని జి ఆర్ పి పోలీసులు మరియు రామగుండం స్టేషన్ అధికారులు అభినందించారు.



# సి.సి. కెమెరాల ప్రారంభోత్సవం!!

- కాలనీ భద్రత దిశగా అడుగులు
- సమస్యలు విన్నవించిన ఆర్టీసీ కాలనీ ప్రజలు
- సమిష్టి కృషితో ప్రగతి... హామీలు అమలు చేస్తాం
- రామగుండం మేయర్ మహంకాళి స్వామి

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 24 (డిడి9 వార్త):**

గోదావరిఖనిలోని ఆర్టీసీ కాలనీలో ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సభకు రామగుండం మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సి.సి. కెమెరాలను ప్రారంభించడమే కాకుండా, కాలనీవాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సభలో కాలనీ ప్రెసిడెంట్ కన్నం సదానందం మాట్లాడుతూ.....కాలనీలో 30 ఫీట్ల రోడ్డు పనులను పూర్తి చేసినందుకు మేయర్ కి అలాగే స్థానిక ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాలనీవాసులు మిగిలి ఉన్న 20 ఫీట్ల అంతర్గత రోడ్ల నిర్మాణం, ఫంక్షన్ హాల్ నిర్మాణం, విద్యుత్ స్తంభాల ఆధునీకరణ, సింగరేణి కాంపౌండ్ వాల్ సమస్యలను మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మేయర్ సానుకూలంగా స్పందిస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో తమ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఎప్పుడూ ముందుంటారని, కాలనీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాలనీ సెక్రటరీ పత్తి రాఘవ రెడ్డి, ట్రెజరర్ తుల నాగేందర్, పాలకవర్గ సభ్యులు, కాలనీ మహిళలు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాజీతోనే పరిష్కారం

- **ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**

**భూపాలపల్లి మార్చి 24 ( డిడి 9 వార్త )**

రాజీతోనే సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఎస్పీ సంకీర్త్ అన్నారు. ఈ నెల 28 న నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. శనివారం నిర్వహించబడే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన కేసులను పరస్పర సమ్మతితో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా లోక్ అదాలత్ లో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు,సివిల్ వివాదాలు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ,వైవాహిక సంబంధిత కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం కేసులు, చెక్ బౌన్స్ కేసులు, పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ కేసుల్లో కక్షిదారులు రాజీ మార్గాన్ని ఎంచుకోవడం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ ఖర్చుతో పరిష్కారం పొందవచ్చని తెలిపారు. చిన్న చిన్న వివాదాల కోసం కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయం, డబ్బు వృథా చేసుకోవడం కన్నా రాజీ ద్వారా పరిష్కారం ఉత్తమమని సూచించారు. జ్యుడీషియల్ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.జిల్లాలోని పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది రాజీ పడదగిన కేసులను గుర్తించి, ఇరువర్గాలకు కౌన్సిలింగ్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కావున తమ కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకోవాలనుకునే వారు సమీప పోలీస్ అధికారులను సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు తక్షణ న్యాయం లభిస్తుందని ఎస్పీ తెలిపారు.



# భద్రాచలంలో వెంటనే ఇసుక రీచ్‌ను ప్రారంభించాలి

- **సిపిఎం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ**
- **జిల్లా మంత్రులు, అధికారులు స్పందించాలని ఎం.బి. నర్సారెడ్డి డిమాండ్**

**భద్రాచలం, మార్చి 24 డిడి9 వార్త**



భద్రాచలం కేంద్రంగా వెంటనే ఇసుక రీచ్‌ను ప్రారంభించి, స్థానిక భవన నిర్మాణ కార్మికులను, ప్రజలను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి. నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద 'సంతకాల సేకరణ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు అధ్యక్షతన జరిగిన సభలో నర్సారెడ్డి మాట్లాడారు. గడిచిన ఆరేళ్లుగా భద్రాచలంలో ఇసుక రీచ్ లేకపోవడంతో నిర్మాణ రంగానికి తీరని నష్టం వాటిల్లుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనులు దొరకక భవన నిర్మాణ కార్మికులు పొరుగు ప్రాంతాలకు వలస వెళ్లే దుస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. "మన ఇసుక మన వాహనం" పథకం ద్వారా పట్టణ ప్రజలకు ఉచితంగా ఇసుకను అందించాలని కోరారు. చర్ల, వెంకటాపురం ప్రాంతాల నుండి వచ్చే ఇసుక లారీల వల్ల భద్రాచలం ప్రధాన రహదారులు ధ్వంసమవుతున్నాయని, కానీ స్థానిక ప్రజలకు మాత్రం ఇసుక అందని ద్రాక్షలా మారిందని విమర్శించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇసుక కొరత పెను భారంగా మారిందని, ప్రభుత్వ పనులకు కూడా ఇసుక దొరకని పరిస్థితి ఉన్నా ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. రాజకీయ వర్గపోరే కారణమా? కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత వర్గపోరు, ఇసుక సొసైటీల రిజిస్ట్రేషన్ల విషయంలో వారి పలుకుబడి ప్రదర్శించడమే భద్రాచలానికి రీచ్ రాకపోవడానికి ప్రధాన కారణమని అధికారులే అంటున్నారని నర్సారెడ్డి ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఉచిత ఇసుక ఇస్తామని హామీ ఇచ్చిన నాయకులు, ఇప్పుడు పంచాయతీ పనులకే ఇసుక దొరకని పరిస్థితి కల్పించడం సిగ్గుచేటని మండిపడ్డారు.

**పోరాటం ఉధృతం చేస్తాం**

వెంటనే గ్రామ పంచాయతీ తీర్మానం చేసి, ప్రభుత్వం ద్వారా ఇసుక ర్యాంపును ప్రారంభించాలని, లేనిపక్షంలో సిపిఎం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు నకిరీకంటి నాగరాజు, చుక్క మాధవరావు, సిఐటియు నాయకులు అమలాపురం శ్రీను, ఏసు, దేగల రాజు, గజ్జల సత్తిరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులు బాధ్యతగా విధులు నిర్వహించాలి

- **అభివృద్ధి పనులపై ఎం.పి. డిఓ సమీక్ష**

**పలిమెల,మార్చి 24 ( డిడి 9 వార్త )**

అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ఉద్యోగులు క్రమం తప్పకుండ పరిశీలించుకుంటూ బాధ్యతగా విధులు నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని పలిమేల మండల ఇంచార్జ్ ఎంపిడిఓ రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం నాడు అభివృద్ధి కార్యక్రమాల పురోగతి పై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధి హామీ పథకం అమలు, గ్రామపంచాయతీల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు చేపడుతున్న పనులు సమయానికి, నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీల నిర్వహణలో లోపాలు లేకుండా, మొక్కల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పచ్చదనం పెంపొందించడంలో నర్సరీల పాత్ర కీలకమని ఆయన పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు ప్రయోజనం చేకూరేలా కార్యక్రమాలు అమలు చేయాలని సూచించారు. పనుల నాణ్యతపై రాజీ పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు. ఈ సమావేశంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొని తమ తమ ప్రాంతాల్లో జరుగుతున్న పనుల పురోగతిని వివరించారు.



# మణుగూరు మండల వ్యవసాయ అధికారి లక్ష్మణరావును ఘనంగా సన్మానించిన ప్రజాప్రతినిధులు..

**మణుగూరు. మార్చి 24(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండల వ్యవసాయ విస్తరణ అధికారి కొమరం లక్ష్మణరావుకు ఇటీవల డాక్టరేట్ ప్రదానోత్సవం జరిగిన సందర్భాన్ని పురస్కరించుకుని మణుగూరు మండలం, గుట్ట మల్లారం గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదిక లో డాక్టర్ కొమరం లక్ష్మణరావు గారిని శాలువా తో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో.. గుట్ట మల్లారం & కట్టు మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ లు కారం పూజిత, జగిడి ప్రసాద్,సమితిసింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, గుట్ట మల్లారం ఉప సర్పంచ్ మహేష్ లు ఉన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు బి తాతారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుర్రి చలపతిరావు, బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకుబ్ అలీ, తోటకూర గోపయ్య, కారం భద్రయ్య, ఇస్మాయిల్ పాషా పాల్గొన్నారు.



# డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**భూపాలపల్లి మార్చి 24 ( డిడి 9 వార్త )**

అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆటో, లారీ, టిప్పర్ డ్రైవర్ల కోసం నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని మంగళవారం నాడు ఎస్పీ సంకీర్త్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ శిబిరాన్ని హన్మకొండకు చెందిన శరత్ ఐ కేర్ హాస్పిటల్ సహకారంతో సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, డ్రైవర్ల కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం, వారి ప్రాణ భద్రతను కాపాడడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. డ్రైవర్లు తమ కంటి చూపును నిరంతరం పరీక్షించించుకుని అవసరమైన చికిత్స పొందాలని సూచించారు. ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికమవుతున్న నేపథ్యంలో డ్రైవర్లు పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. డ్రైవింగ్ సమయంలో సెల్‌ఫోన్ వినియోగించరాదని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్‌టేకింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. అలాగే హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ప్రమాదకరమని హెచ్చరించారు. కంటిచూపు సరిగా లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణమవుతుందని, రోడ్డుపై సూచనలు స్పష్టంగా కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి డ్రైవర్ తన భద్రతతో పాటు తన కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆయన కళ్లద్దాలు అందజేశారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా ఆటో, లారీ డ్రైవర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నరేష్ కుమార్ , డిఎస్పీ సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, ఎస్సై సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



# ఆమ్ ఆద్మీ పార్టీ మండల కన్వీనర్ గా గద్దల గౌతమ్ నియామకం

**బోనకల్,మార్చి 24,(డీడీ9 వార్త):**

ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు,అప్ వర్కింగ్ కన్వీనర్ బుర్ర రాము గౌడ్ ఆధ్వర్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో మండల కన్వీనర్ గా ముష్టికుంట్ల గ్రామానికి చెందిన విద్యా వంతుడు,సామాజిక స్పృహ, సేవా భావం కలిగిన గద్దల గౌతమ్ ఎన్నికయ్యారు,ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల కన్వీనర్ గా నియమించిన మధిర అసెంబ్లీ ఇంచార్జ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పుల్లయ్య కు,హేమ సుదర్శన్ జిల్లోజు కు,రాము గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు,ప్రజా సమస్యల పోరాట దిశగా,ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలకు కృషి చేస్తానని తెలిపారు,ఈ కార్యక్రమంలో అప్ స్పోక్స్ పర్సన్ పరీక్షన్ రాజ్,అప్ నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.



# ప్రజల హృదయాల్లో మార్మోగుతున్న అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ ఓంకార్(ర)ం

- **పేదలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ ఓంకార్**
- **1972 నుండి 1994 వరకు నర్సంపేట ఎమ్మెల్యేగా సేవలు**
- **ఏడాది కాలం ఓంకార్ వర్ధంతి మహాసభలు**
- **ములుగు ప్రాంతంలో చంద్రన్న సేవలు**

**డిడి 9 వార్త, ములుగు :**



ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకాకు చెందిన మద్ది కాయల ఓంకార్ 1924, మే 12న తెలంగాణ రాష్ట్రం సూర్యపేట జిల్లా ఆత్మకూరు మండలం ఏపూరి గ్రామం లో మద్ది కాయల రామయ్య, అనంత లక్ష్మి దంపతులకు జన్మించాడు. 4 వ తరగతి వరకు స్వగ్రామంలోని చదువుకున్న ఓంకార్ మొదట ఉద్యమ ప్రభావంతో స్వాతంత్ర ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. 16 సంవత్సరాల వయసులోనే నిజం నవాబు పాలన నియంతృత్వానికి వ్యతిరేకంగా జరిగిన ఆంధ్ర మహాసభలో 1944లో వాలంటీర్ గా చేరాడు. అక్కడే అతనికి తన జీవిత గమ్యం తెలిసింది. గమనం తెలిసింది. ఎదపై ఎర్ర జెండా ఎత్తుకొని తెలంగాణ సాయుధ సమరంలో ముందుకు వెళ్లాడు. సూర్యాపేట జనగామ ఏరియా కమిటీ క్యాంప్ ఆఫీస్ కార్యదర్శిగా, దళనాయకుడిగా పార్టీ, ఏరియా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించిన ఓంకార్ పల్లెపల్లెన ప్రజలను సాయిధం చేసి సమరానికి నడుంబిగించాడు. నిజాం సైన్యాలను రజాకార్ గుండాలను, దొరలు, దేశముకులను గడగడాలనిపించిన మహనీయుడు ఆయన. ప్రజలకు పోరాటచేతనాన్ని నూరిపోసి పోరాటంలో భాగస్వామ్యం చేస్తూ భూమి కోసం, భక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తుపాకి అందుకొని సాయుధ పోరాటం చేశారు. కామ్రేడ్ ఓంకార్ ఉద్యమ కాలంలోని సిపిఎం పార్టీలో చేరాడు. ఆయన పార్టీ అవసరాలు వరంగల్ జిల్లాలో సిపిఎం నిర్మాణం కోసం పార్టీ ఆదేశాలకు అనుగుణంగా నర్సంపేటలో పనిచేశాడు. పర్వతగిరి కేసముద్రం, గార్ల, బయ్యారం, తొర్రూరు, వరదన్నపేటలతో పాటు అటవీ ప్రాంతాలైన ఎటురునా గారం, మంగపేట, నర్సంపేట, ములుగు,గోదావరి లోతట్టు ఆదివాసి ప్రాంతాలలో అజ్ఞాత దలకమాండర్ గా బాధ్యతలు నిర్వర్తించాడు.

**సాయుధ పోరాట విరమణ తర్వాత మృత్యుంజయుడిగా ఓంకార్**

1951 వ సంవత్సరంలో సాయుధ పోరాట విరమణ చేసిన ఓంకార్ వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యతలు స్వీకరించి పోరాట ఫలితాలు నిలబెట్టిన పార్టీ నిరంతరం మిలిటెంట్ గా ఉంచాడు. అతని మీద ఉన్న కేసుల కారణంగా 1953 వరకు అజ్ఞాతం వీడి బయటకు రాలేకపోయాడు. అజ్ఞాతంలో ఉంటూ 1952 లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడం జరిగింది. భూస్వామ్య శక్తుల ప్రభావం అధికంగా ఉన్న వరంగల్ జిల్లాలో సాధించుకున్న భూమిని నిలబెట్టుకునే సమస్య రావడం జరిగింది. కౌ లు దారుల హక్కులు కాపాడాల్సిన ఓంకారు ను హతమార్చేందుకు భూస్వామ్య, పెత్తందారులు కుట్ర లు పన్నారు. భూస్వాముల ఎత్తుగడల నుంచి తప్పించుకోవడంలో తనకంటూ ఒక గుర్తింపు పొందడం జరిగింది. కమ్యూనిస్టుగా తన ప్రయాణంలో అనేక ప్రాణాంతక సంఘటన నుండి బయటపడటం జరిగింది. 1978 డిసెంబర్ 15న ఖమ్మం జిల్లా కొత్తగూడెం మండలం సాదిరెడ్డి పల్లెలో బాంబుల దాడి చేశారు. 1979 మార్చి ఐదున హైదరాబాదులోని ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్స్ లో మరో దాడి జరిగింది. అదే సంవత్సరం ఆగస్టు 14న మానుకోట బహిరంగ సభలో ప్రసంగించి వస్తుండగా దారికి వచ్చిన దుండగులు కత్తులతో పొత్తికడుపులో పొడిచి చనిపోయాడని వదిలేసి వెళ్లిపోయారు. 1984వ సంవత్సరం డిసెంబర్ 19 పర్వతగిరి మండలం అన్నారం షరీఫ్ గ్రామంలో బహిరంగ సభలో ప్రసంగించారు. దుండగులు తుపాకులతో కాల్పులు జరిపారు. ఆ కాల్పుల్లో 12 బుల్లెట్లు శరీరంలో దూసుకుపోయాయి. సకాలంలో వైద్యం అందించి కాపాడినప్పటికీ ఒక బుల్లెట్టు అతని శరీరంలో తీయలేని పరిస్థి





తి ఉండడంతో ఆయన మరణం వరకు అది అలాగే సహవాసం చేసింది. 89 డిసెంబర్ 25న దుగండి మండలంలోని రేపల్లె గ్రామంలో బహిరంగ సభలో మాట్లాడుతుండగా మరోసారి ఏకే 47 తో కాల్పులు జరిపారు. ఆ కాల్పుల నుంచి ఓంకార్ ప్రాణాలతో బయటపడ్డారు. ఈ సంఘటనలో కత్తి సాంబయ్య, సిరిబొమ్మల లక్ష్మీనారాయణ, ఇద్దరు కార్యకర్తలు అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది.

**ఓంకార్ రాజకీయ ప్రస్థానం తొలిసారి అసెంబ్లీలోకి**

ఓంకార్ 1972వ సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం తొలిసారిగా గెలిచి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. 1978 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి సిపిఎం అభ్యర్థిగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గంట ప్రతాపరెడ్డి పై 1983లో కాంగ్రెస్ సభ్యత్వం ఎమ్మెల్యేగా గెలిచాడు. ఓంకార్ సిపిఎం పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనీ సిపిఎం పార్టీ నుండి ఆయనను బహిష్కరించడం జరిగింది. ఆ తర్వాత 1985 ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గం నుండి ఎంసీపీఐ పేరుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ అభ్యర్థి మండల ఉపేందర్ రావు పై 1989 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఏపూరి జనార్ధన్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందారు.1994 వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి చేతిలో 87 ఓట్ల స్వల్ప తేడాతో ఓటమిని చవి చూశాడు.

**రాజకీయ నేపథ్యం**

చట్టసభల్లో ప్రజా గొంతుక విప్పిన ఓంకార్ కామ్రేడ్ ఓంకార్ చట్ట సభలో ఆయన ప్రసంగిస్తున్న సమయంలో వ్యక్తిగత విమర్శ కింద భావించకుండా అక్రమశిక్షణకు మారుపేరుగా ఓంకార్ ప్రజా సమస్యల అసెంబ్లీ ప్రసంగాన్ని రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా రేడియోలో వినే వారు ఉంటే ఓంకారం ఎంతటి పదం ఎందుకు తెలుస్తుంది పీవీ నరసింహారావు, వెంగళరావు, చెన్నారెడ్డి, అంజయ్య, భాస్కర్ రెడ్డి, ఎన్టీ రామారావు, నాదెండ్ల భాస్కరరావు, భవన వెంకట్రావు, నెదురుమల్లి జనార్ధన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి హయాంలో నర్సంపేట నియోజకవర్గం నుండి రాష్ట్ర ప్రజలకు సేవలు అందించారు. మంత్రులతో ప్రముఖులతో ఎంతో సాంఘిక ఉన్నప్పటికీ ఏనాడు తన రాజకీయ విధానాన్ని తాకట్టు పెట్టి వ్యక్తిగత సంపద కోసం ఆస్తుల పెంపు కోసం సొంత ఇంటి కోసం సంపాదించుకోవడానికి పని చేయలేదు.

**నమ్మిన సిద్ధాంతం కోసం**

నమ్మిన సిద్ధాంతం కోసం మొదటి నుండి క్రమశిక్షణ యుతంగా ఎదిగి చివరి వరకు ఆర్భాటం లేని నిరాడంబర జీవితాన్ని గడపారు సమస్త సమాజం రావాలని తమ చిరకాల వాంఛ ఆశయంగా జీవించి రాజకీయ విలువలకు నిలువెత్తు నిదర్శనంగా భావి తరాలకు ఆదర్శంగా కామ్రేడ్ ఓంకార్ నిలిచారు. కామ్రేడ్ ఓంకారం ఆదర్శవంతమైన జీవితాన్ని పోరాటం స్మరిస్తూ మే 12, 2025 నుండి మే 12 2026 వరకు ఏడాది కాలం పాటు కార్యక్రమాలను మీద రూపాలలో ఎంసీపీఐ (యు) పార్టీ నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా మార్చి 17న చట్టసభలలో ఓంకార అనే పాత్ర పై రవీంద్రభారతిలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

రాజకీయాల్లో నీతి నిజాయితీ విలువలను పెంపొందించడానికి అసెంబ్లీ టైగర్ ఓంకారం స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించే లక్ష్యంతో శతజయంతి వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నారు. చట్టసభల్లో ఓంకార పాత్ర అనే అంశం ఇటీవల రవీంద్ర భారతి ఆడిటోరియంలో సభ నిర్వహించారు. నీతివంతమైన రాజకీయాల కోసం మార్క్సిజన్ వర్గ సామాజిక ఉద్యమాలను ప్రజా ఉద్యమాలను నిర్మించాలని ఆయన చేపట్టిన ఉద్యమాన్ని చిరస్థాయిగా నిలిపేందుకు ఆ పార్టీ పాటుపడుతుంది.

**ములుగు లో పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రన్న సేవలు**

ఓంకార్ పార్టీకి ఎంతో గుర్తింపు ఉన్న ములుగు ప్రాంతంలో మల్లంపల్లి గ్రామానికి చెందిన ఎంసీపీఐ జిల్లా కార్యదర్శి చంద్రన్న పార్టీ కార్యకలాపాలు చేపడుతున్నారు. ఆయన ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ రైతులకు, పేద, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేస్తున్నారు. ప్రధానంగా ములుగు ప్రాంతంలోని రైతాంగ సమస్యలపై ఆయన అలుపెరుగని పోరాటాలు చేపడుతున్నారు. ములుగు ప్రాంతంలో ఉన్న ఎంసిపిఐ నాయకులను కార్యకర్తలను కలుపుకొని ప్రజా ఉద్యమాలు చేపట్టడం ఆయన మంచితనానికి నిదర్శనంగా తెలుస్తుంది.

**కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ మరణం**

ఎం సి పి ఐ (యు) పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అనారోగ్యంతో మరణించడం జరిగింది. అక్టోబర్ 17 2008వ సంవత్సరంలో ఆయన మృత్యువాత పడ్డారు. 84 ఏళ్ల వయసు వరకు ఎన్నో ఉద్యమాలు నిర్వహించి పేద ప్రజల పక్షాన పోరాటాలు నడిపిన అసెంబ్లీ టైగర్ ఓంకార్ మరణం ప్రజలకు తీరని లోటుగా పలువురు భావించారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడిగించాలి

- **కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్**

**డి డి 9 వార్త, ములుగు :**



షెడ్యూల్డ్ క్యాస్ట్ తరగతుల వారి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకార రుణాలకు (ఎస్సీ కార్పొరేషన్) దరఖాస్తు గడవు చాలా పరిమితి రోజులు కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది కావున వెంటనే దరఖాస్తు మరో నెల రోజుల పాటు గడువు పొడిగించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ కోరారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి ధ్యేయంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న రుణాల కు చాలా తక్కువ రోజులు పరిమితి విధించి దరఖాస్తు గడువు నిర్ణయించడం జరిగింది . ఈ క్రమంలోనే పండుగలు సెలవులు రావడం వల్ల అనేకమంది అర్హులు ఆయా కులం సర్టిఫికెట్స్ మరియు ఇతర సర్టిఫికెట్లు సకాలంలో అందకపోవడం వల్ల చాలామంది దరఖాస్తుకు సమయానికి చేసుకోలేకపోవడం వల్ల అనేకమంది అనర్హులుగా మిగిలిపోతున్నారని అన్నారు అలాగే కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న ఇవి వెహికల్స్ కి లైసెన్స్ ముఖ్యంగా మహిళలకు టూవీలర్ కి లైసెన్స్ కూడా ఉండాలనే నిబంధనను తొలగించాలని అన్నారు ట్రాఫిక్ వాళ్లే లైసెన్స్ అడగరు కదా మరి ఏ ఉద్దేశంతో కార్పొరేషన్ ద్వారా ఇస్తున్న ఇవి వెహికల్స్ కి లైసెన్స్ ఉంటేనే అర్హులని అడగడం ఎంతవరకు కరెక్ట్ అనేది అధికారుల ఆలోచించాలి లైసెన్స్ కావాలని నిబంధనను తొలగించాలి ఇంకా ఇతర అగ్రికల్చర్ లోన్స్ కు సంబంధించి సబ్సిడీ ఎక్కువ కల్పించాలని కోరడం జరిగింది. అలాగే దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి లోన్ మంజూరు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. గత ఐదు ఆరు సంవత్సరాలుగా ఎస్సీ కార్పొరేషన్ లోన్లు అనేవి మంజూరు చేయడంలో గత ప్రభుత్వంతో పాటు ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం చేయడం వల్ల అనేక మంది షెడ్యూల్ క్యాస్ట్ ప్రజలు ఆర్థికంగా నష్టపోయారని ఇప్పటికైనా పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి రుణాలు అందేలా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

## గ్రామాభివృద్ధికి అందరూ సహకరించండి

- **సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 24 (డిడి9 వార్త):**

గ్రామాభివృద్ధికి అందరు సహకరించాలని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమపీవీ రావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సర్పంచ్ పల్లె ప్రతిమ ఆధ్యక్షతన మంగళవారం గ్రామసభ జరిగింది. గ్రామం సమగ్ర అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పి.వి.రావు పిలుపునిచ్చారు. గ్రామ శుభ్రత, తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, పారిశుధ్య కార్యక్రమాలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబం గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని, యువత సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆమె కోరారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా స్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, ఖండే లక్ష్మీ గట్టయ్య, ఖండే.సాహితీ పోచం, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నం మణితేజ, జుట్టు యశోద సత్యానారాయణ, బత్తుల రాజమణి రమేష్ ,కారోబర్ కొండపర్తి శ్రీనివాస్ గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు అధికారులు పాల్గొన్నారు.







## పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి వినతిపత్రం..

- **ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**

**మణుగూరు.మార్చి 24(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నెలకొన్న పలు ప్రధాన సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, కాలువల వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సిమెంట్ రహదారులు, వీధి దీపాల కొరత,పాత రహదారుల మరమ్మతులు & కొత్త రహదారుల నిర్మాణం అవసరం. పోడు భూముల సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదల మరియు వైద్య సిబ్బంది & పరికరాల కొరత నివారణ,ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి,అదనపు తరగతి గదుల నిర్మాణం, అవసరమైన సదుపాయాల కల్పన,అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు మరియు మణుగూరు మండలంలోని మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు. ఈ వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

## బడ్జెట్లో 20%నిధులను కేటాయించాలి
### టి. పి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షులు పాల ఉప్పస్వామి

**డీ డీ 9 వార్త, ములుగు :**

ఎన్నికల ప్రచారహామీలో భాగంగా విద్యారంగానికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ప్రస్తుత బడ్జెట్లో కేవలం 8% బడ్జెట్ మాత్రమే కేటాయించడం విద్యారంగంపట్ల ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని నిరూపిస్తుంది అన్నారు. ప్రభుత్వం విశ్రాంత ఉపాధ్యాయులకు కేటాయించవలసిన బకాయిలను విడుదల చేయడంలో కూడా అలసత్వాన్ని వహిస్తూ 80మంది ఉద్యోగ ఉపాధ్యాయుల చావులకు కారణం అయింది. ఇటీవల కోర్టు ఫైనాన్స్ సెక్రటరీని నేరుగా కోర్టుకు హాజరు కావాలని ఆగ్రహం వ్యక్తం చేయడం కూడా సమస్య తీవ్రతను తెలుపుతుంది అన్నారు. ప్రభుత్వం వారి బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు హాట్కర్ సమ్మయ్య గారు మాట్లాడుతూ కేజీబీవీ, ట్రైబల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు రెగ్యులర్ చేస్తూ టైమ్ స్కేల్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీగా ఇచ్చినటువంటి పిఆర్సి వెంటనే అమలు చేయాలని, పెండింగ్ డీఏ లను ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. టి. పి.టి. ఎఫ్ వివిధ డిమాండ్ లతో కూడిన మెమొరాండాన్ని ములుగు కలెక్టర్ కి అందించడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు,ఏటూరునాగారం జోన్ సెక్రటరీ రాందేవ్, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు దిలీప్. వి , బి.రాజు, సారంగపాణి, శ్యాం సుందర్ తదితరులు పాల్గొన్నారు.




## లీగల్ మెట్రాలజీ అధికారితో చర్చించిన కన్జ్యూమర్ రైట్స్ జిల్లా చైర్మన్..

- **వినియోగదారుల హక్కులపై స్పష్టమైన వివరణ..**
- **తప్పుడు తూనికలపై ఫిర్యాదు చేయాలని సూచన..**
- **పారదర్శక వ్యాపార విధానాలకు ప్రాధాన్యం..**

**మణుగూరు. మార్చి 24(డి డి 9వార్త)**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలోని తూనికలు, కొలతల క్యాంపు పరిధిలో వినియోగదారుల హక్కులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారి సుభాష్‌తో కలిసి కన్స్యూమర్ రైట్స్ జిల్లా చైర్మన్ సారిక లింగయ్య, డిప్యూటీ చైర్మన్ సిహెచ్ దామోదర్ పాల్గొని పలు కీలక అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యాపారులు ఉపయోగించే తూకాలు, కొలత పరికరాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. తూకాలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో సమయానుకూలంగా తనిఖీలు జరిపించుకోవాలని వ్యాపారులకు సూచించారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువులో సరైన బరువు, కొలతలు పొందే హక్కు కలిగి ఉన్నారని, ఇది వారి ప్రాథమిక హక్కులలో ఒకటని స్పష్టం చేశారు. అలాగే,ఎక్కడైనా తప్పుడు తూనికలు, తక్కువ కొలతలు లేదా మోసపూరిత చర్యలు గమనించినట్లయితే వినియోగదారులు మౌనంగా ఉండకుండా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం ఇలాంటి తప్పిదాలకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించడం మాత్రమే కాకుండా, వ్యాపారులు కూడా పారదర్శకంగా వ్యవహరించేలా చేయడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. వినియోగదారుల హక్కులు కాపాడబడినప్పుడే సమాజంలో న్యాయం,నమ్మకం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారులు పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం ద్వారా వినియోగదారుల హక్కుల పరిరక్షణకు మరింత బలం చేకూరుతుందని వారు అభిప్రాయపడ్డారు.

## కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి మంత్రి ఎమ్మెల్యే కి పాలాభిషేకం.

**డిడి9వార్త / రామగుండం మార్చి 25:**



ఈరోజు స్థానిక కోర్టు ఆవరణంలో కాంగ్రెస్ లీగల్ సెల్ అధ్యక్షులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో న్యాయవాదుల రక్షణ చట్టం రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకుగాను ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్యులు శ్రీధర్ బాబు మరియు స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ లకు పాలాభిషేకం చేయడం జరిగింది, అనంతరం మిఠాయిల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం కొప్పుల శంకర్ మాట్లాడుతూ...న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం పలకడాన్ని హర్షిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ ఈరోజు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో చిత్రపటాలకు ఆర్థిక నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ వరలక్ష్మి, సీనియర్ న్యాయవాదులు మేడ చక్రపాణి ,పాత అశోక్, దిశెట్టి అంజయ్య, కాంగ్రెస్ టిపిసిసి సెక్రెటరీ ప్రకాష్, లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మాదాసి శ్రీనివాస్, వరలక్ష్మి, ముష్కే రవికుమార్, కాదాశి శేఖర్, పోయిల సాగర్, షానవాజ్, మార్కాపురి తిలక్, వంశీ తదితరులు, పాల్గొన్నారు..

## క్షయవ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహణ

**జనగామ , మార్చి 24 (డిడి 9వార్త ) బ్యూరో**



ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా నెల్లుట్ల గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ, క్షయవ్యాధి (టీబీ) ఒక ప్రమాదకర అంటువ్యాధి అని, దేశంలో ప్రతి సెకనుకు ఒకరికి సోకుతున్నదని, ప్రతిరోజూ అనేక మంది దీని బారిన పడి మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపిన వివరాలను ప్రస్తావించారు. క్షయవ్యాధి నివారణకు ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, సమయానికి పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దామర కావ్య ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఏఎన్ఎం సంపూర్ణ సరస్వతి, ఆశా కార్యకర్తలు, పాలకేంద్రం చైర్మన్ దామెర నాగరాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- **అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**

**మహాదేవపూర్ మార్చి 24 (డిడి 9 వార్త )**

ఇందిరా శక్తి పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అర్చన కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం నాడు ఆమె మండల కేంద్రం లోని ఆదివాసి భవన్ లో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రం ను సందర్శించారు. . ఈ సందర్భంగా కుట్టు నేర్చుకునే సభ్యులకు సలహాలు సూచనలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు , మాజీ ఎంపీపీ రాణిబాయి, డిపిఎమ్ గోవింద్ , ఎంపీడీవో రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి వీరస్వామి , స్థానిక ఏపిఎం రాజన్న , సీసీలు తదితరులు ఉన్నారు .



# నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి.

- **ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలి.**
- **వచ్చే వర్షా కాలం నాటికి మొక్కలు సిద్ధం చేయాలి.**
- **అంగన్వాడి విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలి.**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**గోవిందరావుపేట, మార్చి 24 (డి డి 9 వార్త)**





నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల ను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, వివిధ దశలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను మరింత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం,మండలంలోని ఎన్టీఆర్ కాలనీలో వివిధ దశ లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలోని నర్సరీని, అంగన్వాడీ కేంద్రం ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మండల కేంద్రం లో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు, ఇప్పటి వరకు ప్రారంభించినవి, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు, మిగిలినవి ఏ.ఏ దశలో ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ ను లబ్ధిదారులకు తక్కువ ధరకు ఇప్పించి ఇండ్ల నిర్మాణపు పనులు త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేయాలన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లలో డబ్బులు జమ అవుతున్నాయా అని ఆరా తీశారు. వివిధ దశలో మిగిలి ఉన్న నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తే చివరి బిల్లు కూడా వస్తుందని త్వరగా పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టాలన్నారు. నర్సరీలలో పెంచే మొక్కలను వర్షాకాలం నాటికి నాటేందుకు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పూల చెట్లతో పాటు పండ్ల చెట్లను నీడనిచ్చే చెట్లను పెంచే విధంగా చూడాలని, వర్షాకాలం నాటికి ప్రజలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో చెట్లు నాటే విధంగా అవగాహన కల్పించాలని, చెట్లతో కలిగే లాభాలను ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో సరిపడా మొక్కలను సిద్ధం చేస్తున్నామని ఆయన వివరించారు. అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని పిల్లలకు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే పాల ప్యాకెట్ పై ఉండే ముద్రణ తేదీలను గమనిస్తూ గడువు దాటిన వాటిని గుర్తించాలని సిబ్బందిని ఆదేశించారు. పిల్లల ఎత్తు, బరువులను తరచు పరిశీలిస్తూ రక్తహీనత తో ఉన్న చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలు శుభ్రంగా ఉండాలని, పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రీస్కూల్ బోధన లో భాగంగా చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేయాలని, పిల్లలు ఉత్సాహంగా ఉండేలా వాతావరణాన్ని కల్పించాలని, టీచర్లకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పి డి సూర్య నారాయణ, ఎం పి ఓ మమత,స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**
- **గోవిందరావుపేట,మార్చి 24 (డి డి 9 వార్త)**

ప్రజలకు మెరుగైన వైద్యం అందించి, జీవనప్రమాణాలు పెంపొందించేందుకు కృత నిశ్చయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గోవిందరావు పేట్ లో జరుగుతున్న99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లోని భాగంగా, స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలు స్పెషలిస్ట్ డాక్టర్ల వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని, ఈ క్యాంపులలో గర్భిణీ స్త్రీలు, శిశువులు, కిషోర బాలికలు వృద్ధుల ఎక్కువ సంఖ్యలో వచ్చి వైద్య సేవల పొందాలని పిలుపునిచ్చారు. వైద్య సేవల కొరకై వచ్చిన రోగులను, వారికి అందుతున్న వైద్య సేవల తీరును అడిగి తెలుసుకున్నారు. అక్కడి రోగులు అందుతున్న వైద్య సేవ పట్ల హర్షాన్ని వ్యక్తం చేస్తూ ఆయుష్ వైద్య సేవలు కూడా కావాలని కలెక్టర్ ను కోరారు. కేంద్రంలోని ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించి ప్రతిరోజు రోగులకు ఎటువంటి రక్త పరీక్షలు చేస్తున్నారని ల్యాబ్ టెక్నీషియన్ ను, మందుల గదిని పరిశీలించి అన్ని రకాల మందులను సమకూర్చుకోవాలని ఫార్మాసిస్టుకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ఓపి సేవల రోగుల సంఖ్యను పెంచాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్ డాక్టర్ అనూష పి హెచ్ ఎన్ లక్ష్మి శ్యామల,జంపయ్య, నీరజ శివాని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అనాథలకు అండగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్

- **కారుణ్య ఆశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ**
- **అనాథ పిల్లలను ఆదుకోవడంలో దాతలు ముందుండాలి**
- **ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి**

**భద్రాచలం, మార్చి 24 (డిడి9 వార్త)**

స్థానిక శ్రీరాంనగర్ కాలనీలోని 'కారుణ్య అనాథ ఆశ్రమం' విద్యార్థులకు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మంగళవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.5 వేల విలువైన నిత్యావసర వస్తువులను ఆశ్రమ పిల్లలకు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి చేతుల మీదుగా వస్తువులను అనాథ పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మెన్ కొప్పుల మురళి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి, వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ బాధ్యతగా పెంచుతున్న ఆశ్రమ నిర్వాహకులు సునీల్ కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా ఆశ్రమానికి, గురువులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. సమాజంలోని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అనాథ పిల్లల అవసరాల కోసం తమ వంతు ఆర్థిక సాయం అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బందా సాయి కుమార్, ఆపక హరికృష్ణ, ఎడ్విన్ కిషోర్, జిలకర నాగరాజు మరియు విద్యార్థుల సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.



# బి ఆర్ ఎస్, నాయకులు ఖబద్దార్.

- **మాజీ ఎమ్మెల్యే అబద్ధపు ప్రచారాలు మానుకోవాలి.**

**డిడి9వార్త రామగుండం మార్చి 25:**



రామగుండం అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కి వివరణ. ఆరు గ్యారంటీల్లో భాగంగా రైతు భరోసా చేయూత ఇందిరమ్మ ఇండ్లు గ్యాస్ సబ్సిడీ గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత కరెంట్ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణానికి 50713 కోట్లు కేటాయింపులు జరిగాయి,ఇందిరామరాజ్యం ప్రజా ప్రభుత్వంలో 9 కొత్త పథకాలు ప్రారంభం కాబోతున్నాయి ఇందిరమ్మ జీవిత బీమా చేయూత తెలంగాణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్న భోజనం నగదురహిత ఆరోగ్య సేవలు ఉద్యోగులకు ప్రమాద బీమా ముఖ్యమంత్రి ఓవర్సీస్ ఎంప్లాయ్మెంట్ గ్యారంటీ ఏటీసీ సెంటర్ల స్కాలర్షిప్లకు 22,453 కోట్లు కేటాయింపులు జరిగాయి, అయ్యా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇది మీకు తెలియదా అని వివరిస్తున్న .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా నాయకుడు గుండేటి శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# కనకదుర్గ మాత ఆలయ నిర్మాణానికి రూ.25 వేల విరాళం గుడి వంశీధర్ రెడ్డి

**జనగామ మార్చి 24 (డిడి 9వార్త )బ్యూరో**

హైదరాబాద్‌లోని వ్యక్తిగత అతిథి గృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డిని లింగాలఘనపురం మండలం సిరిపురం గ్రామ సర్పంచ్ చిటకోరు సంపత్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు సిరిపురం గ్రామంలోని శ్రీ కనకదుర్గ మాత ఆలయ నిర్మాణ పనుల కోసం వంశీధర్ రెడ్డి గారు రూ.25,000 విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్ మాజీ డైరెక్టర్ వేముల కృష్ణా రెడ్డి, జీడికల్ దేవస్థానం మాజీ చైర్మన్ సానికే మధు, బంద్రు బీరయ్య, బర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిబిజికెఎస్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు..

**మణుగూరు.మార్చి 24(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు సింగరేణి ఏరియా ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 బేస్ వర్క్ షాప్ నందు విధులు నిర్వహిస్తున్న గుంటి. శ్రీనివాస రావు (జనరల్ అసిస్టెంట్) మాతృమూర్తి గుంటి లలితమ్మ (65) అనారోగ్య కారణాలతో హైదరాబాద్ కార్పొరేట్ హాస్పిటల్ నందు వైద్య సేవలు పొందుతూ సోమవారం నాడు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు మణుగూరు పట్టణం లోని సాయిబాబా గుడివద్ద గల మృతురాలి స్వగృహం కు వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.దుఃఖంతో ఉన్న శ్రీనివాస రావును ఓదార్చి ధైర్యం చెప్పారు.అనంతరం వారి తల్లిగారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూగులోత్ రమేష్ నాయక్, రేవన్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు సృజన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# నరేందర్ రెడ్డి మృతి పట్ల ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సంతాపం

**జనగామ మార్చి 24 (డిడి 9వార్త )బ్యూరో**

స్టేషన్ ఘన్‌పూర్ ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్ రెడ్డి మృతి పట్ల జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్ను మూసిన విషయం తెలుసుకుని దిగ్భ్రాంతికి గురయ్యానని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నరేందర్ రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రజలతో మమేకమై పనిచేసిన అంకితభావం గల నాయకుడిగా నరేందర్ రెడ్డిని గుర్తుచేసుకుంటూ, ఆయన మరణం స్టేషన్ ఘన్‌పూర్ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు.



## విప్పల గూడెం వాటర్ ట్యాంక్ కి మరమ్మత్తులు...

- **దృష్టికి రాగానే సమస్యను పరిష్కరించిన సర్పంచ్ రమ్య...**

**మార్చ్ 24 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామపంచాయతీ పరిధిలోని విప్పలగుడం మినీ వాటర్ ట్యాంక్ గత కొన్ని రోజులుగా అనివార్య కారణాల వలన ట్యాంకు పైకి నీళ్లు ఎక్కకపోవడంతో గ్రామస్తులు సర్పంచ్ డి. రమ్య దృష్టికి తీసుకురాగా, వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే స్పందించి సంబంధిత మిషన్ భగీరథ జై శ్రీనివాసరావుతో మాట్లాడి అక్కడ సమస్యలను తెలుసుకొని వెంటనే మరమ్మత్తులు చేపించి వాటర్ ట్యాంక్ పైకి నీటిని ఎక్కించి ఊర్లో ఉన్నటువంటి ప్రధాన వీధిలో నల్లాలకు త్రాగు నీటిని విడుదల చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ యాక్షన్ ప్లాన్ కింద మంగపేటలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

- **విద్యుత్ అంతరాయాలకు చెక్ ఓవర్‌లోడ్ సమస్యకు పరిష్కారం**
- **స్థానిక అధికారుల సమక్షంలో ప్రారంభించిన ట్రాన్స్ఫార్మర్**

**మంగపేట మార్చి 24డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలోసమ్మర్ యాక్షన్‌ప్లాన్‌లో భాగంగా నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌నుఏర్పాటుచేశారు.ఈట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుద్వారాప్రాంతంలోతరచుగా ఎదురవుతున్న విద్యుత్ అంతరాయాలు తగ్గడంతో పాటు ఓవర్‌లోడ్ సమస్యకు పరిష్కారం లభించనుంది. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా వేసవి కాలంలో పెరుగుతున్న లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యకమంలో ఏటూరునాగారం ADE ఉమారావు, మంగపేట సబ్ ఇంజనీర్ వెంకటేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ మధు, లైన్మెన్ ఉదయ్, ఏఎల్ఎం నటరాజ్, ఈబిడి నరేష్, స్పాట్ బిల్డర్ మహేష్, అలాగే స్థానిక రైతులు పాల్గొన్నారు. స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, విద్యుత్ సమస్యలు తగ్గుతాయని ఆశాభావంవ్యక్తంచేశారు.



# వైద్య విద్యార్థినికి అండగా భద్రాచలం మహిళా సమితి

- **ఐటీడీఏ పీవో చేతుల మీదుగా సింధుకు ల్యాప్‌టాప్ అందజేత**

**భద్రాచలం, మార్చి 24 (డిడి9 వార్త)**



ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పట్టుదలతో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించిన ఉయ్కే సింధు కృషినీ, ఆమె చదువుపై ఉన్న మక్కువను భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి (పీవో) బి. రాహుల్ అభినందించారు. మంగళవారం ఐటీడీఏ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో భద్రాచలం మహిళా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సింధు తల్లిదండ్రులు వెంకటలక్ష్మి, బాబులకు పీవో చేతుల మీదుగా ల్యాప్‌టాప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబానికి చెందిన సింధు వైద్య విద్యను అభ్యసిస్తూ తన కలలను నిజం చేసుకునేందుకు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. నేటి వైద్య విద్యలో డిజిటల్ వనరులు ఎంతో కీలకమని, మహిళా సమితి సభ్యులు ఆమె అవసరాన్ని గుర్తించి ల్యాప్‌టాప్ అందించడం అభినందనీయమన్నారు. ఈ ల్యాప్‌టాప్ ద్వారా ఆన్‌లైన్ క్లాసులు వినడానికి, ఇతర విద్యా సమాచారాన్ని సేకరించడానికి ఆమెకు ఎంతో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు. మహిళా సమితి చేస్తున్న ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మార్పు తీసుకువస్తాయని, పేద విద్యార్థులకు ఇవి ఎంతో స్ఫూర్తినిస్తాయని ఆయన అన్నారు. సింధు భవిష్యత్తులో మంచి డాక్టర్‌గా ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, బీఎంఎస్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ జీ, కార్యదర్శి మాధవి మురళీకృష్ణ, సుభాషిని చంగల్ రావు మరియు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం...

- **క్షయ పై అవగాహన కార్యక్రమం..**

**మార్చ్ 24 డిడి9 వార్త వెంకటాపురం.**



ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎదిర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భాస్కర్ ఆధ్వర్యంలో టీబీ ముక్తి భారత్ అభియాన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. వెంకటాపురం బాలల వసతి గృహ స్కూల్లో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్తులు మరియు సిబ్బంది క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, సోకుదలకు ఎలా నివారించాలి అనే అంశాలపై సమగ్ర అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం రాంబాబు, వైద్య సిబ్బంది కోటిరెడ్డి, రాఘవులు, రాజేష్, భారతమ్మ, సరస్వతి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా క్షయ వ్యాధి సంబంధిత అవగాహన పొంది, ఆరోగ్య పరిరక్షణలో విద్యార్థులు మరియు గ్రామస్తులు భాగస్వామ్యతను దృఢం చేయడంలో ముందడుగు వేయబడింది.



## ఉచిత మెగా వైద్య శిబిరం...

- **ప్రజా పాలన మరియు ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా..**
- **పాల్గొన్న వివిధ వైద్య నిపుణులు..**

**మార్చ్ 24 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, చిరుతపల్లి 1, కేజీబీవీ, లక్ష్మీనగరం గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలల్లో.. ప్రజా పాలన మరియు ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరాన్ని ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వెంకటాపురం మండలం ఆధ్వర్యంలో వైద్యాధికారి భాస్కర్ పర్యవేక్షణలో నిర్వహించారు. శిబిరంలో వివిధ ప్రత్యేకతల వైద్యులు పాల్గొన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు రవితేజ, దంత వైద్యులు సుజిత్, కంటి వైద్యులు ప్రవీణ్ రెడ్డి, సాధారణ వైద్యులు వినోద్ కుమార్ ఎం.డి, పవన్ ఎం,డి, మనోజ్ లాల్ ఎం,డి పాల్గొన్నారు. మొత్తం 771 మంది విద్యార్థులు వైద్య పరీక్షలకు హాజరవ్వగా, వీరిలో 131 మందికి రిఫరల్ సూచనలు ఇవ్వబడింది. ఈ శిబిరం గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు ఆరోగ్య సౌకర్యాలను అందించడం ద్వారా వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషించింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం, వార్డెన్, ఏఎన్ఎం సిబ్బంది, కోటిరెడ్డి, రాఘవులు, రాజేష్, ఆదిలక్ష్మి, రోజా రాణి , సుశీల, సరస్వతి, స్వరూప, ఆశా కార్యకర్తలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ మల్యాల సమ్మన్న (గుట్టన్న) స్థూపం ఆవిష్కరణ

- **మేడారం గ్రామంలో కామ్రేడ్ మల్యాల సమ్మన్న అలియాస్ గుట్టన్న**

**మంగపేట మార్చి 24డీడీ 9 వార్త**

మల్యాల సమ్మన్న బంధువు (బావమరిది), అమరుల స్మారక కమిటీ సభ్యుడు సిద్దబోయిన స్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం (RCS) ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ మండల యుగేందర్, నాయకులు చి. నరేందర్, చంద్రగిరి శంకర్, ముంజల బిక్షపతి, ఎల్పీ రామ్, వావిలాల లక్ష్మణ్, జంగిలి రఘు తదితరులతో పాటు మేడారం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరుల స్మారక కమిటీ నాయకుడు సిద్దబోయిన స్వామి మాట్లాడుతూ, 3003 1996న అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో కామ్రేడ్ మల్యాల సమ్మన్నను మహబూబాబాద్ కేంద్రంలో అక్రమంగా అరెస్ట్ చేసి, భూపాలపల్లి సమీపంలోని చెల్పూర్ వద్ద బూటకపు ఎన్‌కౌంటర్‌లో హత్య చేసినట్లు ఆరోపించారు. పీడిత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడిన నాయకులను అణచివేసినా, వారి త్యాగాలు స్థూపాల రూపంలో ప్రజల మనసుల్లో నిలిచిపోతాయని తెలిపారు. కామ్రేడ్ గుట్టన్న ఆశయాలను సాధించడానికి అందరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివాసీలు పోడు భూముల పట్టాల కోసం పోరాడుతున్నప్పటికీ, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. అడవులను, ప్రకృతిని ధ్వంసం చేసే వారికి మాత్రం ప్రభుత్వంమద్దతుఇస్తోందనిఆరోపించారు. విప్లవోద్యమంలో ఎన్నోమంది అమరులు తమప్రాణాలనుఅర్పించారని,వారికుటుంబాలకుప్రగాఢసానుభూతితెలుపుతూ,అమరులందరికీవిప్లవజోహార్లుఅర్పించారు.వారి త్యాగాలనుఎల్లప్పుడూస్మరించుకుంటూ, ఆశయసాధనకోసంముందుకుసాగాలని పిలుపునిచ్చారు.







# శ్రీరామ భక్తుల కు మజ్జిగ ,మంచినీరు, మందులు వితరణ చేసిన నారాయణపురం యువత....

- **సేవ చేసే భాగ్యం మాకు దక్కుతుందని రెట్టింపు సంతోషంతో ముందుకు వెళ్తున్న యువత మహిళలు..**

**అశ్వరావుపేట:మార్చి 24(డిడి9వార్త)**



శ్రీరామనవమి కళ్యాణానికి ఆంధ్ర ప్రదేశ్ ఉభయ గోదావరి జిల్లాల చెందిన శ్రీరామ భక్త బృందం పాదయాత్రగా వేల సంఖ్యలో భక్తులు అశ్వరావు పేట మీదగా కుక్కునూరు, భద్రాచలానికి నడక మార్గంలో వెళ్తున్న భక్తులకు నారాయణపురం ప్రాంతానికి చెందిన కొంతమంది యువత మహిళలు మేమున్నామని ముందుకు వచ్చి వారికి మంచినీరు, మజ్జిగ, లసి, మందులు వారికి అందజేసి వారి మన్ననలు అందుకోవటంలో ఎంతో సంతోషపడ్డారు వీరి సేవని వారు ఎంతో గొప్పగా చెప్పుకుంటూ నడకయాత్ర సాగిస్తూ జై శ్రీరామ్ జై జై శ్రీరామ్ అని రహదారుల మొత్తం మారుమోగాయి. వారి చేసే రామ సంకీర్తనలు వినుకుంటూ రెట్టింపు ఉత్సాహంతో యువత మహిళలు వారికి సేవ చేసే భాగ్యం మాకు దక్కింద ని ఆనందంతో ముందుకెళ్లారు. ఈ కార్యక్రమంలో చందు బాలకృష్ణ, కొత్త రాజగోపాల్, బాలాబత్తున రామారావు, కొత్త అచ్యుత సోమశేఖర్, చందు శివ ప్రసాద్, ఈశ్వరి, మాధవి, మల్లేశ్వరి, చిలకమ్మా, సుమలత, గంగాదేవి, ధనలక్ష్మి మొదలైన వారు పాల్గొన్నారు





# వార్డు సభ్యుల శిక్షణ విజయవంతం – ధృవీకరణ పత్రాల ప్రదానం

**జనగామ, మార్చి 24 (డిడి 9 వార్త) బ్యూరో**

లింగాల ఘనపూర్ మండలంలోని MPDO ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. శిక్షణ పొందిన వార్డు సభ్యులకు ఈ సందర్భంగా ధృవీకరణ పత్రాలను అధికారులు ఘనంగా ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గ్రామ స్థాయి పాలనలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి సమర్థవంతంగా పరిష్కరించేందుకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని వివరించారు. శిక్షణలో పాల్గొన్న సభ్యులు తమ పనితీరును మరింత మెరుగుపరుచుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గట్టగళ్ల రాజయ్యతో పాటు వార్డు సభ్యులు ఆదిత్య, రాజు, సాయిమల్లేష్, లలిత, మానస, రజిత, మౌనిక, భీములు, సుశీల, సతయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# సురారం లో తృణ ధాన్యాలపై వర్క్‌షాప్ ఉపాధ్యాయుల కృషిని అభినందించిన ఎం.ఇ.ఓ మెతుకు పురుషోత్తం రెడ్డి

మహాదేవపూర్‌మార్చి24(డిడి 9వార్త) నేటి బాలలే రేపటి పౌరులు, వారు ఆరోగ్యంగా ఉంటేనే దేశం బాగుంటుందనే సంకల్పంతో భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సురారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో తృణధాన్యాలు (సలాడ్స్, మిల్లెట్స్) పై అవగాహన సదస్సు నిర్వహించారు. పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన ఆహారం పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడమే ప్రధాన ఉద్దేశ్యం గా నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి మెతుకు పురుషోత్తం రెడ్డి హాజరై విద్యార్థులు ఉపాధ్యాయులు తయారు చేసిన పోషక విలువలతో కూడిన సలాడ్లను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు ఇలాంటి పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులను ఉత్సాహపరుస్తూ ఈ ార్యక్రమాన్ని విజయవంతం చేసిన గైడ్ టీచర్లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ వర్క్‌షాప్ నిర్వహణలో క్రియాశీలక పాత్ర పోషించిన గైడ్ టీచర్లు, సీనియర్ ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. గైడ్ టీచర్లు గంగిశెట్టి వెంకటేశ్వర్లు, మేరీ భాయ్, మధుకర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు జరుపల రవీందర్ , సతీష్ , చల్లా కవితా దేవి, మనోహర దేవి,అనిత లత ,పి.డి కార్తీక్ , సునీల్, గుండోజీ నగేష్, చంద్రమౌళి,గోపికృష్, సి ఆర్ పి రాజయ్య, రామయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# భూ ఆక్రమణ ఆపివేయాలి – సాదుల సౌందర్యకు తెలంగాణ ఉద్యమకారుల మద్దతు



**మంగపేట, మార్చి 24డీడీ 9 వార్త**

మంగపేట మండలంలో భూ ఆక్రమణ ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం డిమాండ్ చేసింది. కీర్తిశేషులు సాదుల ప్రసాద్ సతీమణి సౌందర్యకు మద్దతుగా మండల స్థాయి అత్యవసర సమావేశం నిర్వహించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సమావేశానికి తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల కన్వీనర్ గాదే శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మంగపేట ప్రాంత ప్రజలకు కీర్తిశేషులు సాదుల ప్రసాద్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంతో విడదీయరాని అనుబంధం ఉన్న వ్యక్తి అని తెలిపారు. రాష్ట్ర సాధన కోసం కీలక పాత్ర పోషించిన సాదుల ప్రసాద్, 15 091993న మంగపేటకు చెందిన ఎక్కటి శేషారెడ్డి వద్ద సర్వే నెంబర్ 143లో మూడు గుంటల స్థలాన్ని కొనుగోలు చేసినట్లు వివరించారు. అయితే, ఆ స్థలంలో కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ పేరుతో టిడిపి జెండా ఏర్పాటు చేసి గద్దె నిర్మాణం చేపట్టి భూ ఆక్రమణకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ చర్యలను వెంటనే నిలిపివేయాలని హెచ్చరించారు. సాదుల సౌందర్య మాట్లాడుతూ, ఆ భూమికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేయాలని కోరారు. లేదంటే తెలంగాణ ఉద్యమకారుల సంఘం మరియు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో తీవ్ర నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ ఈదునూరి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు కుంట ఏడుకొండలు, సీనియర్ నాయకులు పప్పు వెంకట్ రెడ్డి, చిలకమర్రి రాజేందర్, గూడ వాసుదేవమూర్తి, కోలగట్ల నరేష్ రెడ్డి మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# ఇళ్ళు కాలిన అగ్ని ప్రమాద బాధితులకు బిఆర్ఎస్ నాయకుల భరోసా...

- **కొత్త నారవారిగూడెంలో మానవత్వం చాటుకున్న నాయకులు:బాధితులకు నిత్యావసరాల పంపిణీ చేసిన మండల బిఆర్ఎస్ నాయకులు...**

**అశ్వారావుపేట: మార్చ్ 24 (డిడి 9 వార్త)**

ప్రజలు కష్టాల్లో ఉన్నారంటే చాలు.. మేమున్నాం అంటూ ముందు వరుసలో ఉంటారు బిఆర్ఎస్ నాయకులు"అని మరోసారి నిరూపితమైంది. అశ్వారావుపేట మండలం కొత్త నారవారిగూడెంలో ఆదివారం జరిగిన ఘోర అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కిన్నెర శ్రీను, కిన్నెర అర్జున అనే సోదరుల కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు స్వయంగా కలిసి అండగా నిలిచారు.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇళ్లు సామాన్లు పూర్తిగా దగ్ధమై,నిరాశ్రయులైన వారిని చూసి ధైర్యం చెప్పారు.అలాగే కేవలం పరామర్శకే పరిమితం కాకుండా,ఆ కుటుంబాలు తక్షణమే కోలుకోవాలనే ఉద్దేశంతో వారికి కావాల్సిన బియ్యం, నిత్యావసర సరుకులు మరియు వంట సామాగ్రి,దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలు మరియు నాయకులు ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతారని,బాధితులకు ప్రభుత్వం నుండి కూడా తగిన సాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. క్లిష్ట సమయంలో తమను ఆదుకోవడానికి తక్షణమే స్పందించిన బిఆర్ఎస్ నాయకులపై స్థానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మాజీ ఎంపీపీ జల్లిపల్లి.శ్రీరామమూర్తి,మండల నాయకులు జూపల్లి. రమణారావు, కాసాని.చంద్రమోహన్,డాక్టర్ భూక్యా.ప్రసాద్, మోటూరి. మోహన్,నారంవారి గూడెం సర్పంచ్ మనుగొండ.నాగమణి,మాజీ సర్పంచ్ మనుగొండ.వెంకట నాగ ముత్యం,వేదాంతపురం మాజీ సర్పంచ్ సోయం. ప్రసాద్ లగడపాటి.మల్లికార్జున రావు,ముక్కయ్య, గోపిన.బుచ్చిబాబు, నారం.పోతురాజు,సీతారాం సింగ్, నారం.మన్మధరావు,వేముల. కొర్రాజులు,నారం.చిన్న వెంకయ్య, నారం. మల్లయ్య,గోపిన.కృష్ణయ్య మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి శ్రీ సోమేశ్వరస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**పాలకుర్తి మార్చి 24(డిడి 9 వార్త)**



పాలకుర్తి మండల కేంద్రంలోని స్వయంభువు శ్రీసోమేశ్వర లక్ష్మీ నర్సింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ 15,32,767 సమకూరినట్లు ఈఓ భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. 2026 జనవరి 02 నుండి 2026 మార్చి 24 వరకు భక్తులు హుండీలో సమర్పించిన 80 రోజుల కానుకల ఆదాయాన్ని ఆలయం కళ్యాణ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ భువనగిరి ఇన్స్పెక్టర్ నిఖిల్ పర్యవేక్షణలో లెక్కించారు. మిశ్రమ బంగారం 2 గ్రాముల110 మిల్లి గ్రాములు, మిశ్రమ వెండి 500 గ్రాములు, యూఎస్ డాలర్ 01, ఇంగ్లాండ్ 01 (10 పౌండ్స్,) వచ్చిన్నట్లు ఈఓ తెలిపారు ఈ హుండీ లెక్కింపులో గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ, సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య ప్రధాన అర్చకుడు దేవగిరి లక్ష్మన్న డివిఆర్ శర్మ దేవగిరి అనిల్ కుమార్ ఆలయ సిబ్బంది శ్రీసోమేశ్వర రాజరాజేశ్వరి సేవా ట్రస్ట్ సభ్యులు తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ సిబ్బంది స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న కేసులో సక్సెస్ – యజమానికి తిరిగి అందజేత

**మంగపేట మార్చి 24డీడీ 9 వార్త**

మంగపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను పోలీసులు సక్సెస్‌ఫుల్‌గా ట్రేస్ చేసి యజమానికి తిరిగి అందజేశారు. బయ్యారం మండలం కొత్తపేట గ్రామానికి చెందిన నరసింగుల అనిల్ (లింగయ్య కుమారుడు) తన మొబైల్ ఫోన్‌ను 20012026న పోగొట్టుకున్నాడు. ఈ విషయంపై ఫిర్యాదు నమోదు కావడంతో కేసును మంగపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ టీవీఆర్ సూరి పర్యవేక్షణలో దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో CEIR సిస్టమ్ సహాయంతో పీఎస్ లెవల్ ఆపరేటర్ ఎన్. సురేష్ (PC 205) సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మొబైల్‌ను ట్రేస్ చేశారు. అనంతరం 2403 2026న ఆ మొబైల్‌ను అసలు యజమాని నరసింగుల అనిల్‌కు పోలీసులు అప్పగించారు. ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.



# వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కలిసిన పాలకుర్తి మార్కెట్ చైర్మన్‌లు

**పాలకుర్తి మార్చి 24(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు గౌరవ పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఈ క్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని వివిధ మండలాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లతో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు నియోజకవర్గంలోని రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యంగా వ్యవసాయ మార్కెట్లలో సరైన మౌలిక వసతుల లేమి నిల్వ సదుపాయాల కొరత రైతులు పంటలను అమ్ముకునే సమయంలో ఎదురయ్యే ఇబ్బందులు వంటి అంశాలను వివరించారు అలాగే తొర్రూర్ కొడకండ్ల పాలకుర్తి ప్రాంతాల్లోని వ్యవసాయ మార్కెట్ల అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు ఈ విషయంపై స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మార్కెట్ల అభివృద్ధికి అవసరమైన నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి నల్ల అండాలు శ్రీరామ్, లావుడియా మంజుల భాస్కర్ వైస్ చైర్మన్ లు బట్టు నాయక్ మల్లారెడ్డి సాయి కృష్ణ పాల్గొని రైతుల తరఫున మంత్రికి మరియు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు



# ఇబ్రహీంపూర్ పెద్ద చెరువులో జాలర్ల వలకు 23.20 కిలోల భారీ చేప

**జనగామ మార్చి 24(డిడి 9వార్త )**



ఇబ్రహీంపూర్ గ్రామంలోని పెద్ద చెరువులో జాలర్ల వలకు భారీ చేప చిక్కిన ఘటన స్థానికంగా ఆసక్తి రేపింది. ఈరోజు చేపల వేటకు వెళ్లిన జాలర్ల వలకు అనూహ్యంగా పెద్ద పరిమాణం గల చేప చిక్కింది. చేప బరువు సుమారు 23.20 కిలోలు ఉండడంతో జాలర్లు కలిసి కష్టపడి వలను బయటకు తీశారు. ఈ భారీ చేపను చూడడానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో చేరుకుని ఆసక్తిగా వీక్షించారు.





# మళ్ళీవిడత మేడారంహుండిల లెక్కింపు,,,,!!

- గద్దెలవెనుకదేవాదాయడైనింగ్ హాలులో నిర్వహన,,,
- సమ్మక్కహుండిల ఆదాయం 39,,74 లక్షలు,,,
- సారలమ్మహుండిల లెక్కింపు ఆదాయం, 36,,78 లక్షలు,,,
- పగిడిద్దరాజు హుండిల ఆదా యం 34,,44లక్షలు,,,
- గోవిందరాజు హుండిల ఆదా యం 22,,93 లక్షలు,,,
- దేవాదాయ ఈ వొ మేకలవీర స్వామి ఆద్వర్యంలోనిర్వహన
- దేవతల పూజారులు సమక్షం లో నిర్వహన,,,,



**ఏటూరునాగారం క్రైం డిడి 9వార్త మార్చి 24**

మేడారంలో దేవతల హుండిల ఆదాయం లెక్కింపు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు దేవతల గద్దెల వెనుకవైపున దేవాదాయ శాండ్విచ్ హాలులో ఈ వొ మేకలవీరస్వామి ఆద్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు, ఉమ్మడివరంగల్ జిల్లాలకు చెందిన వివిధదేవాలయాల నుంచి లెక్కించె కార్మికులు మేడారం తరలివచ్చారు మేడారం దేవాదాయ శాఖ అధికారులు,,సిబ్బంది ఈకార్యక్రమంలొ హజరయ్యరు ఉదయం ప్రారంభమైన హుండిల ఆదాయం లెక్కరాత్రి 6,30 కుముగిసింది పోలీసులు పటిష్ఠ భద్రత కల్పించారు దేవతల హుండిల ఆదాయం గతంలో కంటె ఈసారిభక్తులు పెరిగారు అందువలన కానుకలు కూడ పెరిగింది, గతవారం అకాలవర్షం కురవడం మూలంగా హుండిలకు భద్రతలెక చాలా నొట్లు తడిసినట్లు తెల్సింది ప్రస్తుతం అడపా,,దడపా వర్షాలు కురుస్తున్నాయి కాబట్టి దేవాదాయ అధికారులు హుండీలొకి వర్షంనీరుపోకుండా ఫాలిథిన్ కవర్ల వంటివి పైనవేయాలని కోరుతున్నారు అధికారులు తగుజాగ్రత్తలు తీసుకోవాలని కొరుతున్నారు,,ఈ హుండిలద్వార వచ్చిన ఆదాయం మొత్తంలెక్కించారు ఈ ఆదాయం మొత్తం తాడ్వాయిలొని కెనరాబ్యాంకు అధికారులకు తెలపగా మేనేజర్ ,,ఫీల్డు ఆఫీసర్,, క్యాషియర్ ,,సిబ్బంది హజరయ్యరు తమసె వలను వినియెగిం చారు దేవాదాయ సిబ్బంది జగదీష్,,మధుసుదన్,,దనుం జయ్య మరికొంద రు,రమాదేవి,పూజారులు కొక్కెరకృష్ణ,,వసంతరావు,, బయ్యక్కపేట పూజారులు రఘుపతిరావు ,,చందాగోపాల్ రావు ,సారలమ్మపుజారులు కాకకిరణ్,,కాక అమృత,,భుజంగరావు గోవర్దన్,, మహిళాపోలీసులు తదితరులు,

# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**పాలకుర్తి మార్చి 24(డిడి 9 వార్త)**

హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఛాంబర్ లో రాష్ట్ర షెడ్యూల్డ్ కాస్ట్స్ అభివృద్ధి, గిరిజన సంక్షేమం, మైనారిటీల సంక్షేమం, వికలాంగుల సాధికారత, వృద్ధుల సంక్షేమం మరియు ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ గారిని పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో గిరిజనులకు అవసరమైన మౌలిక వసతుల కొరతపై ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు ముఖ్యంగా గిరిజనులు సమావేశాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు గిరిజన భవనాల అవసరం ఉందని వివరించారు ఎమ్మెల్యే వినతిని సానుకూలంగా స్వీకరించిన మంత్రి అడ్లూరి లక్ష్మ



ణ్ గారు వెంటనే స్పందించి, పాలకుర్తి నియోజకవర్గానికి రెండు గిరిజన భవనాలను మంజూరు చేయడానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. అవసరమైన చర్యలు త్వరితగతిన తీసుకుంటామని ఆయన తెలిపారు ఈ హామీతో నియోజకవర్గ గిరిజనుల్లో ఆనందం వ్యక్తమవుతుండగా, భవిష్యత్తులో గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులు మరింత వేగవంతం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు

# నేడు బి ఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక సమావేశం

**గోవిందరావుపేట, మార్చి 24(డిడి 9 వార్త )**

మండల కేంద్రంలో నేడు బుధవారం బిఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. ములుగు జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశానుసారం. ఈ సమావేశం గోవిందరావుపేటలోని పి ఎస్ ఆర్ గార్డెన్‌లో ఉదయం 10:30 గంటలకు జరగనుంది. ఈ సమావేశం గోవిందరావుపేట బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మండలంలోని మాజీ ఎంపీపీలు, మాజీ జెడ్పిటీసీలు, మాజీ ఎంపీటీసీలు, రైతు విభాగం నాయకులు, మాజీ మరియు ప్రస్తుత సర్పంచులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ఉద్యమకారులు, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చలు జరగనున్న ఈ సమావేశానికి అందరూ సమయానికి హాజరు కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

# మణుగూరు డిఎస్పీ చేతుల మీదుగా టీవీ5 హిందూ ధర్మ పంచాంగ పుస్తకం ఆవిష్కరణ..

**మణుగూరు.మార్చి 24(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు లోని డీఎస్పీ కార్యాలయం లో టీవీ 5 హిందూ ధర్మ పంచాంగ పుస్తకాన్ని డిఎస్పీ రవీందర్ రెడ్డి వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాది నుండి మొదలవుతుందని తెలుగు సంస్కృతిని అందరికి తెలిసేలా ప్రతి సంవత్సరం పంచాంగ పుస్తకం ప్రింట్ చేసి తెలుగు ప్రజలకు అందిస్తున్న టీవీ5 యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు.. అలాగే నిత్యం ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న టీవీ5 కి ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధి లా టీవీ 5 టీమ్ పని చేస్తుందని, ప్రజల్లో ఆధ్యాత్మికంగాచైతన్యం రావాలని టీవీ 5 యాజమాన్యం కృషి చేస్తుందని అన్నారు .. అంతేకాకుండా మన వాళ్ళు జనవరి 1 నూతన సంవత్సర వేడుకలు చేసుకోవడం అలవాటు గా మారిందని , అసలు నూతన సంవత్సరం ఉగాది నుండి మొదలవుతుంది అని ప్రజలు ఇది గమనించాలని అన్నారు.. మానవ జీవితాలకు అర్థం తెలిసేలా ఉగాది పచ్చడి తో షడ్రుచులు సమ్మేళనం నిదర్శనం అని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో పినపాక నియోజక



వర్గ టీవీ5 ప్రతినిధి జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు వన్నం కృష్ణ మోహన్, సీనియర్ జర్నలిస్టులు పుసులూరి శ్రీనివాస్, ప్రసాద్, విత్తనాల శ్రీనివాస్ మరియు హిందూ ప్రచార సమితి నాయకులు నాగేశ్వరరావు లు పాల్గొన్నారు.

## ప్రతి గ్రామంలో బాలల రక్షణకు బలోపేత చర్యలు.

- **ఇన్‌చార్జ్ ఎంపీడీవో మమత**

**గోవిందరావుపేట, మార్చి 24 ( డి డి 9 వార్త):**

మంగళవారం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండల చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఇన్‌చార్జ్ ఎంపీడీవో మమత అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి కమిటీ సభ్యులందరూ హాజరై, పిల్లల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మమత మాట్లాడుతూ, పిల్లలకు సంబంధించిన ప్రతి సమస్య పరిష్కారానికి అందరూ కలిసి కట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేస్తే సమస్యలు గణనీయంగా తగ్గుతాయని పేర్కొన్నారు. ప్రతి నెల విసిపిసి సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, పిల్లలకు ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ మరియు 112 నంబర్ల ద్వారా సహాయం పొందవచ్చని, ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. సమావేశంలో చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్, బడి మానేసిన పిల్లల సమస్యలపై చర్చించి, ప్రతి పిల్లవాడు పాఠశాలలో కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మండలంలోని 18 గ్రామపంచాయతీలలో ఇప్పటికే 10 గ్రామపంచాయతీలలో విసిపిసి సమావేశాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, ఎస్సై నాగరాజు, ఎంఈఓ దివాకర్, సూపర్వైజర్లు, డీసీపీయూ ప్రతినిధి జ్యోతి, చైల్డ్ హెల్పర్ సూపర్వైజర్ విక్రమ్, హెల్త్ డిపార్ట్‌మెంట్ సిబ్బంది, ప్రథమ్ ఎన్జీవో ప్రతినిధులు అనిల్ తదితరులు, కిశోర బాలబాలికలు పాల్గొన్నారు.



## రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే కాంగ్రెస్ పార్టీ పై బీఆర్ఎస్ విమర్శలు

**పాలకుర్తి మార్చి 24(డిడి 9 వార్త)**

పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీకి భవిష్యత్తు లేదు ఆ పార్టీని ప్రజలు తిరస్కరించారు ప్రజారంజాకమైన బడ్జెట్ ను విమర్శించడం సరికాదు రాబోయే ఎన్నికలలో గెలిచే పరిస్థితి లేదు కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ప్రజలు బ్రహ్మరథం 40 ఏండ్ల రాజకీయ అనుభవం అనీ చెప్పుకునే దయాకర్ రావును కాదని పాలకుర్తి ప్రజలు సేవా ధృపదం ఉన్న ఝాన్సీ రెడ్డి గారి కుంటుంబాన్ని అందరించారు దయాకర్ రావు పదేండ్ల విధ్వంస పాలన నుండి నియోజకవర్గం ఎంమ్మెల్యే యశశ్విని రేడ్డి గారి పాలనలో వికాసం వైపు పయనిస్తుంది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ప్రజలలో విశేష స్పందన వస్తుంది ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి గారిని విమర్శించే నైతిక అర్హత బీఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు పాలకుర్తి ఇంటిగ్రేటెడ్ స్కూల్,మరియు మరెన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం ప్రజల జీవన స్థితిని పెంచేలా తెలంగాణ బడ్జెట్ 202627 బడ్జెట్ లో విద్య,వైద్యం వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం బీసీల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుంది,బీసీ లకు 42% రిజర్వేషన్ల బిల్లును చట్ట సభల్లో ఆమోదించారు,కేంద్రంపై ఒత్తిడి తీసుకువస్తూ ఢిల్లీలో కూడా నిరసన తెలియజెస్తుంది బీసీల సంక్షేమానికి ఎప్పుడు నోరూమేధాపని బీఆర్ఎస్ పార్టీ నాయకులు,ఈ రోజు బీసీల సంక్షేమం గురించి మాట్లాడడం విడురం కోటీ 15 లక్షల కుటుంబాలకు రూ. 5 లక్షల ఉచిత బీమా ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులు ఈ కార్యక్రమంలో రాయపర్తి గ్రామ సర్పంచ్ గారే సహేంద్రబిక్షపతి మండల ముఖ్య నాయకులు టీఎం కృష్ణామాచర్యులు రెంటాలా గోవర్ధన్ రేడ్డి ఊళ్ళేంగుల యాదగిరి మండల పార్టీ నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు



# మణుగూరులో బీసీ బాలికల పాఠశాల భవనానికి రూ. 29 కోట్లు మంజూరు చేయాలని కోరుతూ వినతి..

**మణుగూరు.మార్చి 24(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణం కోసం రూ. 29 కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలనిపినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.పాఠశాల ప్రైవేట్ భవనంలో నడుస్తోందని స్థలాభావం,మరియు మౌలిక వసతుల కొరత వలన విద్యార్థినులు పలు రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ,రామానుజవరం గ్రామంలో 5 ఎకరాల ప్రభుత్వభూమి గుర్తించినట్టు, సమగ్ర క్యాంపస్ నిర్మాణం (స్కూల్ + జూనియర్ కాలేజీ + హాస్టల్)అంచనా వ్యయం: రూ. 29 కోట్ల రూపాయలు.విద్యార్థుల వివరాలు పాఠశాల విభాగం: 291 మంది, జూనియర్ కాలేజీ: 120 మంది, మొత్తం విద్యార్థినులు: 411 మంది అని, బోధనా & బోధనేతర సిబ్బంది సహా మొత్తం 451 మందికి సౌకర్యాలు అవసరం అని,విద్యార్థినుల భవిష్యత్తు దృష్ట్యా ఈ ప్రాజెక్ట్‌ను అత్యవసరంగా పరిగణించి తక్షణమే నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ బీసీ బాలికల విద్యకు ప్రాధాన్యత ఇస్తామని సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే నిధుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బీసీ విద్యార్థుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని స్పష్టం చేశారు.



# మియాపూర్ సర్కిల్ 48లో కన్వర్జెన్స్ సమావేశం

- **పాల్గొన్న వివిధ శాఖల అధికారులు**
- **సమస్యలపై విస్తృత చర్చ**
- **విభాగాల వారీగా స్థితి సమీక్ష**
- **సి &డి వ్యర్థాలు, పైపులు, మాన్హోల్ అవశేషాల గుర్తింపు**
- **వెలుగులోకి గ్రీన్ వేస్ట్ సమస్యలు**
- **నిరుపయోగ వాహనాల గుర్తింపు**
- **తక్షణ చర్యలకు అధికారులకు ఆదేశాలు**
- **కమిషనర్ సూచనల అమలు పై దృష్టి**



**మియాపూర్,మార్చి 24,(డిడి9 వార్త)**

మియాపూర్ సర్కిల్48 పరిధిలో ఉన్న పెండింగ్ పౌర సమస్యలను పరిష్కరించేందుకు వివిధ విభాగాల అధికారులతో మంగళవారం కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్‌ఎండబ్ల్యూఎస్ &ఎస్బి , టీజీఎస్పీడీసీఎల్ , యుబీడీ , ఇంజినీరింగ్, ఎన్ హెచ్ ఆర్&బి , ట్రాఫిక్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాలపై విస్తృతంగా చర్చించి, విభాగాల వారీగా ప్రస్తుత స్థితిని సమీక్షించారు. నిర్మాణ & విధ్వంస వ్యర్థాలు (C&D), విద్యుత్ స్తంభాలు, పైపులు, మాన్హోల్ అవశేషాల తొలగింపు విషయంపై గణాంకాలు వెల్లడించారు. ఇంజినీరింగ్ శాఖ 91 కేసులు, HMWS&SB 64, TGSPDCL 25 కేసులు గుర్తించగా, గృహాల నుండి 76 కేసులు నమోదయ్యాయి. అదనంగా 120 కేసులు ఎవరికీ చెందినవి కాదని గుర్తించారు. గ్రీన్ వేస్ట్ విషయానికి వస్తే, TGSPDCL పరిధిలో 17, UBDలో 2, గృహాల నుండి 7 కేసులు నమోదయ్యాయి. అలాగే సర్కిల్ పరిధిలో మొత్తం 40 నిరుపయోగంగా ఉన్న వాహనాలు గుర్తించారు.



ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత అన్ని శాఖలకు తక్షణ చర్యలు తీసుకోవాలని, కమిషనర్ గారి వీడియో కాన్ఫరెన్స్‌లో ఇచ్చిన సూచనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం వేగవంతం కావడానికి విభాగాల మధ్య సమన్వయం, నిరంతర పర్యవేక్షణ అవసరమని అధికారులు తెలిపారు. మియాపూర్ సర్కిల్ 48లో శుభ్రత, పట్టణ నిర్వహణ మెరుగుపర్చేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

# చందానగర్‌లో ఘనంగ మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు






- **పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్**

**మియాపూర్,మార్చి 24,(డిడి9 వార్త)**

సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు జన్మదిన వేడుకలు మంగళవారం చందానగర్‌లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మిరియాల ప్రీతమ్ ఆహ్వానం మేరకు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపకులు & చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ మియాపూర్ డివిజన్ టీంతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాఘవరావు మొక్క (సాప్లింగ్) మరియు శాలువాతో సత్కరించి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా కొనసాగింది. ఈ వేడుకల్లో మియాపూర్ డివిజన్ నాయకులు మరియు యువ సభ్యులు నాని, గురువులు, జగన్, రత్నచారి, అశోక్, సతీష్, రాజేష్, భార్గవ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత బోనకల్ కోసం అందరూ కృషి చేయాలి

- **తహసిల్దార్ రామదేవి, ఎంపీడీఓ రమాదేవి**
- **"డ్రగ్స్ వద్దు... జీవితమే ముద్దు"**
- **ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వి విజయ్ కుమార్**
- **విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి**
- **సర్పంచ్ జ్యోతి**

**బోనకల్,మార్చి 24,(డీడీ9 వార్త):**





చిన్నతనంలోనే జీవితాన్ని విచ్ఛిన్నం చేసుకోవద్దని, "డ్రగ్స్ వద్దు... జీవితమే ముద్దు" అని తహసిల్దార్ రామదేవి,ఎంపీడీఓ రమాదేవి,ఈగల్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వి విజయ్ కుమార్ లు అన్నారు.మండల కేంద్రంలోని మంగళవారము బోనకల్, ముష్టికుంట్ల, కలకోట గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద ఎస్ఐ పొదిలి వెంకన్న ఆధ్వర్యంలో డ్రగ్స్ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె ఆయన మాట్లాడుతు డ్రగ్స్ రకరకాల మొక్కల నుండి ఉత్పత్తి అవుతాయని తెలిపారు. ఉదాహరణకు గంజాయి ,కోకెయిన్,పొగాకు వంటి పదార్థాలు శుద్ధి చేసిన మొక్కల ఉత్పత్తుల నుంచే వస్తాయని వివరించారు.ఈ డ్రగ్స్ను యువతకు అలవాటు చేయించి,ఏజెంట్ల ద్వారా విద్యార్థులకు అమ్మకాలు జరిపి వారి జీవితాలను నాశనం చేస్తున్నారని ఆయన హెచ్చరించారు.డ్రగ్స్ నిర్మూలన కోసం యువత నడుం కట్టాలని సూచించారు.మత్తు పదార్థాలపై పోరాటం మనతోనే ప్రారంభం కావాలని, డ్రగ్స్ నుండి మీ స్నేహితులు,కుటుంబ సభ్యులు, పాఠశాలలు,కళాశాలలు,సమాజాన్ని రక్షించేందుకు 1908 నంబర్కు కాల్ చేయాలని తెలిపారు.సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయని ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రభుత్వం అన్ని వర్గాల ప్రభుత్వ సంస్థల సహకారంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ భానోత్ జ్యోతి, కలకోట సర్పంచ్ పైడిపల్లి అనిత, ముష్టికుంట్ల సర్పంచ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు,తహశీల్దార్ రమాదేవి,ఎంపీడీవో ఆర్ రమాదేవి,ఎస్ఐ పొదిలి వెంకన్న,ఎంఈఓ దామాాల పుల్లయ్య,డిటి జీ లక్ష్మణ్ నాయక్,డిఆర్ఓ వెంకట లక్ష్మి, ఐసీడీఎస్ అధికారి రమాదేవి,వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# చత్తీష్ గడ్ లో,,అడవులను వీడిన అన్నలు,,,!!

- **దండకారణ్యం దక్షిణబస్తర్ స్పెషల్ జోనల్ మిలట్రీ దళం,,**
- **తుపాకులతో ప్రభుత్వం ఎదుటలొంగుబాటు,,,**
- **ఉత్తరతెలంగాణా ఎన్ టి జెడ్ సి సెక్రేటరీ పాపారావు సైతం,,,**
- **కగార్ ఆపరేషన్ఆఖరిరోజుల్లో**
- **పాపారావు అడవులను విడిసి లొంగిపోయె,,,,**
- **దండకారణ్యం,ప్లాంటెషన్అడవులను వేలాదిగచుట్టుముట్టె,**

**ఏటూరునాగారం క్రైం డిడి 9 వార్త మార్చి 34**





చత్తీష్ గడ్ లోని దండకారణ్యాన్ని అన్నలు చివరిదళం విడిసెను ఆ ప్రభుత్వం ఎదుటతుపాకులతో లొంగిపోయెని ఉత్తరతెలంగాణా కు ఆయువు పట్టుగా నిలిచిన దక్షిణబస్తర్ అడవులు, గుట్టల్లో మకాంవేసి లొంగిపోయెది లెదని హెచ్చరించిన స్పెషల్ జొనల్ సెక్రెటరీ పాపారావు నెలరోజులుగా పోలీసుబలగాకు చిక్కకుండా ముచ్చెమటలు పట్టించెను అగ్రనేతలంతా లొంగిపోయిన తరణంలొ తానులొంగి పోయెది లేదని తేల్చిచెప్పెను,

ఈక్రమంలో కేంద్రం భారీ ఎత్తున బలగాలను మొహరించెను గ్రెహౌండ్స్ డి ఆర్ జి ఎఫ్ బలగాలను వేలాది మొహరించి అడవులను చుట్టుముట్టెను, ఊపిరిమెసలని విధంగా ఉక్కిరి బిక్కిరిగా గాలించెను కనిపిస్తెకాల్చివేతె లక్షంగా దూకుడుపెంచెను,,

**ఆఖరి క్షణంలొ,,,పాపారావు దళం అడవి విడిసెను,,!!**

అడవులను చుట్టుముట్టిన పోలీసులతొ తట్టుకోలేక ప్రాణాలు పోతాయని బయటకొచ్చెను మంగళవారం నేషనల్ పార్కు ,,మారేడిమిల్లి అడవులు ,గుట్టలు అడవులను వదిలి తుపాకులతొ చత్తీష్ గడ్ సి ఎం ఎదుటలొంగిపోయెను పోలీసులకు కొరక రానికొయ్యగా మారిన పాపారావు పట్టువదిలి ఓ మెట్టుదిగెను బతికుంటె బలుసాకు తినైనా ప్రాణాలు కాపాడుకోవచ్చనె నానుడి సామెత చందంగా పాపారావు మిలట్రి టీమంతా అడవులను వదిలి ప్రభుత్వ ఆహ్వానం స్వీకరించి లొంగిపోయెను



**ఆపరేషన కగార్ఆఖరి క్షణం!!**

ఆపరేషన్ ఆఖరిక్షణంలొ చివరిరోజులు వారంరోజులె మిగిలాయి తానులొంగిపోనని శపథంచేసిన



మావొయిస్టు అగ్రనేత అయినపాపారావు ఎట్టకేలకు చత్తీష్ గడ్ ప్రభుత్వ ఆహ్వానాన్ని స్వీకరించెను పోలీసులు ఈక్రమంలో ఊపురిపీల్చుకున్నారు

# ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు 'సుప్రీం' షాక్

- **కౌన్సెలింగ్ గడువు పెంచేది లేదని స్పష్టం**
- **వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపిస్తుందని అభిప్రాయం**

**నేషనల్, (డీడీ9 వార్త):**

ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు సుప్రీంకోర్టు షాకిచ్చింది. పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పెంచేది లేదని స్పష్టం చేసింది. ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఫీజులు అధికంగా ఉండడం వల్ల కొన్ని సీట్లు మిగిలి పోతుంటాయని పేర్కొంది. మేనేజ్‌మెంట్ కోటాతోపాటు భర్తీ కావాల్సిన పీజీ మెడికల్ సీట్లు ఉన్నందున కౌన్సెలింగ్ గడువును పెంచాలంటూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని కొన్ని ప్రైవేట్ మెడికల్ కాలేజీల యాజమాన్యాలు ఇటీవల సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై జస్టిస్ పీఎస్ నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా నేషనల్ మెడికల్ కౌన్సిల్ వాదనలతో ఏకీభవిస్తూ ఇప్పటికే ఏడుసార్లు కౌన్సెలింగ్ నిర్వహించారని, ఇంతకన్నా ఎక్కువగా నిర్వహించడం సాధ్యం కాదని పేర్కొంది. కౌన్సెలింగ్ ప్రక్రియను కొనసాగిస్తూ పోతే విద్యా క్యాలెండర్ దెబ్బ తింటుందని వ్యాఖ్యానించింది. ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపిస్తుందని అభిప్రాయపడింది. ఏటా కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, దీనికి ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో ఫీజులు అధికంగా ఉండడమే కారణమని పేర్కొంది. దీనికి ముందు నేషనల్ మెడికల్ కౌన్సిల్ నివేదికను కోర్టుకు సమర్పించింది. అందులో కౌన్సెలింగ్ పొడిగింపును వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది.



# ఏప్రిల్ కల్లా హ్యామ్ రోడ్లు పూర్తి చేస్తాం

**తెలంగాణ బ్యూరో (డీడీ9 వార్త):**



రాష్ట్రంలో ప్రతిపాదించిన హ్యామ్ రోడ్ల పనులన్నీ వచ్చే ఏప్రిల్ మాసం కల్లా గ్రౌండ్ చేయనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల పర్వంలో భాగంగా సభ్యులు సుధీర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మనోహర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మాణిక్ రావు, వీర్లపల్లి శంకర్‌లు రాష్ట్రంలోని రోడ్లు, ట్రాఫిక్ సమస్య వంటి ఇబ్బందులపై ప్రశ్నలు వేశారు. వాటికి మంత్రి కోమటి రెడ్డి సమాధానం చెబుతూ హ్యామ్ ప్రాతిపదికన చేపట్టనున్న రోడ్ల పనులన్నింటికీ డీపీఆర్‌లు సిద్ధమైనట్లు వెల్లడించారు. పనామా జంక్షన్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 5.5 కిలోమీటర్ల పొడువున విజయవాడ హైవేపై ఆరు లేన్లు, రెండు సర్వీసు రోడ్లతో కూడిన ఎనిమిది లేన్ల డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ కారిడార్ పనులకు రూ.941 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ ఫ్లై ఓవర్ ప్రతిపాదనల రూపకల్పనకు ముందు అనేక ట్రాఫిక్ స్టడీలు, క్షేత్ర స్థాయి పరిశీలనలు జరిపినట్లు తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖకు సమర్పించిన ఈ ప్రతిపాదనలకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న 202627 వార్షిక ఆర్థిక కార్యచరణలో ఆమోదం తెలుపుతామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. వార్షిక సమావేశంలో ఆమోదం లభించిన తర్వాత డీపీఆర్ రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. ఇదే తరహాలో ఎనిమిది లేన్ల డబుల్ డెక్కర్‌ను మదీనాగూడ నుంచి బీహెచ్ఈఎల్ వరకు ముంబై జాతీయ రహదారిపై నిర్మించనున్నట్లు తెలిపారు. సుమారు రూ.50 కోట్ల వ్యయంతో ఈ డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిని దాదాపు కిలోమీటరున్నర పొడువున నిర్మించనున్నట్లు ఆయన తెలిపారు. ఇలాంటి హ్యామ్ రోడ్లను తాండూరు, వనపర్తి, తొర్రూర్, వికారాబాద్, బుదేరా ప్రాంతాల్లో డబుల్ లైన్ రోడ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. బీహెచ్ఈఎల్ నుంచి నిర్మించనున్న డబుల్ డెక్కర్ ఫ్లై ఓవర్ పైన మెట్రో రైలు, కింది లైన్లలో వాహనాల రాకపోకలను కొనసాగించనున్నట్లు తెలిపారు. ఈ ఫ్లై ఓవర్‌కు ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రైలు రూ.200కోట్లు చెల్లించేందుకు సుముఖతను వ్యక్తం చేసినట్లు మంత్రి తెలిపారు.